ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రంగారావు

మధిర, సెప్టెంబర్ 1, వుదయం ప్రతినిధి:

పిఆర్సిని వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద పిఆర్టియు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మహా ధర్నాకు మధిర, ఎర్రుపాలెం మండలాల నుంచి ఉపాధ్యాయులు భారీగా తరలివెళ్లారు. ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ ధర్నాకు ఖమ్మం జిల్లా శాఖ పిలుపు మేరకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్. బ్రహ్మారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు మాట్లాడుతూ పిఆర్సి గడువు ముగిసి దాదాపు మూడేళ్లు కావస్తున్నా ప్రభుత్వం ఇంతవరకు కొత్త పిఆర్సిను ప్రకటించలేదన్నారు. సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ నుపునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదని విమర్శించారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయడంలోనూ ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆరోపించారు.ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటికైనా నెరవేర్చాలని, లేని పక్షంలో ఉపాధ్యాయుల పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని రంగారావు హెచ్చరించారు. జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ధర్నాకు తరలివచ్చారని తెలిపారు. ధర్నాకు తరలివెళ్లిన వారిలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్. బ్రహ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వి రవికుమార్, కొమ్ము శ్రీనివాసరావు,ఎస్. సంగిరెడ్డి, వి.నాగరాజు,రాష్ట్ర బాధ్యులు డి.వెంకటేశ్వరరావు, మాజీ రాష్ట్ర బాధ్యులు ఎస్.కె మదార్, మధిర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి,పోలే సుధాకర్, ఎర్రుపాలెం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

బి. మదన్మోహన్‌రెడ్డి, ఎం. బాబురావు, సీనియర్ నాయకులు కొలగాని ప్రసాదరావు, మండలాల బాధ్యులు ఎండి జమీర్, కె. రాఘవరావు,కె. శాంతబాబు, తెల్లమేకల శ్రీనివాసరావు, నాగభూషణ్‌రెడ్డి,లూఖ్య రామారావుతో పాటు రెండు మండలాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భూ రీసర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి, వుదయం ప్రతినిధి

మంగళవారం పోచంపల్లి మండలం అబ్దుల్లాపూర్ నగర్ గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రీసర్వే పనుల పురోగతి, సర్వే నిర్వహణ విధానం, భూ సరిహద్దుల నిర్ధారణ తదితర అంశాలను పరిశీలించారు. రీసర్వే పనులను నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రీసర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి సుజాత, మండల సర్వేయర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

జోనా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట సెప్టెంబర్ 01 వుదయం ప్రతినిధి

పేదలు, నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జోనా ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గండూరి ప్రవళిక – ప్రకాష్ దంపతుల కుమారుడు గండూరి జోనా 6వ వర్ధంతి సందర్భంగా జోనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 26 లక్షల వ్యయంతో పేదల కోసం ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ ను, రూ. 1.80 లక్షల వ్యయంతో రెండు ఫ్రీజర్ బాక్సులను అక్షర ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన జగదీష్ రెడ్డి, జోనా వర్ధంతిని పురస్కరించుకుని పేదల కోసం ఉచిత అంబులెన్స్, ఫ్రీజర్ బాక్సులను అందించడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమన్నారు. అత్యవసర సమయాల్లో పేదలకు ఈ ఉచిత అంబులెన్స్ సేవలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే పేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు. సుమారు 330 మంది పేదలకు ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

సేవాభావంతో చేపట్టే ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని, సమాజంలోని పేదలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం ఉచిత అంబులెన్స్, ఫ్రీజర్ బాక్సులను అక్షర ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు.

అసమానతలకు వ్యతిరేకంగా ప్రగతిశీల శక్తులు ఉద్యమించాలి

పీడీఎస్‌యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు

నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి సెప్టెంబర్ 1

నల్లగొండ పట్టణ కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు సెప్టెంబర్ 1,2 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ కోలా శంకర్ హాల్ ఎస్.వి.ఆర్ గార్డెన్ లో మొదటిరోజు ఉత్సాహభరితంగా నిర్వహించడం జరిగింది. రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులకు ముందుగా పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్ బిగిపిడికి జెండాని ఎగరవేశాడు కళాకారులు ఉద్యమ గీతాన్ని ఆలపించారు. అనంతరం అమరవీరుల సంతాప తీర్మానాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు ప్రవేశపెటి అమరవీరుని స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను ప్రారంభిస్తూ జి.వెంకటేశ్వర్లు సీనియర్ అడ్వకేట్ మాట్లాడారు పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం గత 54 సంవత్సరాలుగ అంతరాలు లేని సమాజం వరకు పోరాడి ఎందరో నాయకులు అమరులయ్యారని వారి అమరత్వాన్ని కొనియాడారు. ప్రభుత్వ రంగం లో ఉన్న ప్రభుత్వ సంస్థలను అన్ని ప్రైవేటు కార్పొరేట్ పరం చేస్తున్నారని అన్నారు. ప్రశ్నించే గొంతుకులను అణచివేస్తున్నారని విమర్శించారు

పాలకుల అనుసరిస్తున్న స్వార్థపూరిత విధానాల మూలంగా ప్రజల మధ్య విపరీతంగా అసమానతలు పెరిగిపోయాయని అసమానతల పై ప్రగతిల విద్యార్థులు ఉద్యమాల వెల్లువల సృష్టించాలని అందుకు రాష్ట్రస్థాయి క్లాసులు మీకు వేదిక కావాలని ఆశిస్తున్నామని అన్నారు ,విద్యార్థి పోరాటాలే పాలకుల వెన్నులో వణుకు పుట్టించిందని , సమాజంలో మార్పు తెచ్చిందని గుర్తు చేశారు విద్యాశాఖను తన దగ్గరే ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలు చెప్తున్నారే తప్ప అమలు శూన్యమని పేర్కొన్నారు ముఖ్యమంత్రి కి చిత్తశుద్ధి లేదని బాధ్యతారహితంగా వ్యవహరించడం మూలంగానే రాష్ట్రంలో విద్యారంగం సంక్షోభం లోకి నెట్టబడుతుందని విద్యారంగాన్ని కాపాడడానికి విద్యార్థులు మేధావులు కలిసి కొట్లాడాలని వారు పిలుపునిచ్చారు. APTF పూర్వ రాష్ట్ర కార్యదర్శి పన్నాల గోపాల్ రెడ్డి,AIKMS రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్ కుమార్ లోప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు, జన్నారాపు రాజేశ్వర్,డి.శ్రీకాంత్, కే.రాణా ప్రతాప్, కే.శ్రీనివాస్. రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ఆర్ గౌతమ్ కుమార్, జి.మస్తాన్, మంద నవీన్, జగజంపుల తిరుపతి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోల పవన్,పుల్లూరు సింహాద్రి, ప్రిన్స్ ,తీగల శ్యామ్ ,కే.ఝాన్సీ, గడ్డం గౌతం, రెడ్డి చరణ్ ,మర్రి మహేష్, గణేష్, మునగాల మహేష్,ఆర్.ఉదయ్. తదితరులు పాల్గొన్నారు.

లిఫ్టుల ద్వారా చెరువులు నింపాలి

బిజెపి మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్

చిలుకూరు సెప్టెంబర్ 01:(వుదయం)

నాగార్జునసాగర్ ఎడమ కాలవ కింద ఉన్నటువంటి లిఫ్టులు నిర్వహణలోపు మరమ్మత్తులు లేక లిఫ్టులు పనిచేయట్లేదని ఇరిగేషన్ శాఖ మంత్రి మాత్రం ఎయిర్ లిఫ్ట్ ద్వారా గాలి మోటార్లలో తిరిగే జిల్లా మంత్రి కనీసం త్రాగునీరు చెరువులను నింపడానికి కూడా లిఫ్టులు పనిచేయట్లేదని లెఫ్ట్ కెనాల్ తలాపనే పోతుందని నాట్లు పెట్టుకున్న రైతుల త్రమ పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీరు మాదిరి మొగ్గ దశలోనే వరి నాట్లు ఎండిపోతున్నవని కనీసం లిఫ్టుల ద్వారా చెరువులు నింపితే భూగర్భ జలాలు పెరిగి బోర్లయిన కొంచెం ఉపశమనాన్ని కలిగిస్తాయని లిఫ్ట్ మరమ్మత్తులు చేయించి మోటార్లను రన్నింగ్ లో పెట్టి విడతల వారిగా చెరువులు నింపాలి కరువు కాంగ్రెస్ కవల పిల్లలని బిజెపి చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ అన్నారు,

యూరియా యాప్ లో ఆన్లైన్ బుకింగ్ అవట్లేదని రైతుల ఆందోళన

సొసైటీ కార్యాలయానికి తాళం వేసినా రైతులు

సత్తుపల్లి సెప్టెంబర్ 1 (వుదయం ప్రతినిధి)

ఖమ్మం జిల్లా వేంసూరు మండలం భరణిపాడులో సొసైటీ ముందు రైతుల ఆందోళన,యాప్‌లో యూరియా బుక్ అవటం లేదంటూ నిరసనకు దిగిన అన్నదాతలు, సొసైటీకి వచ్చిన 20 టన్నుల యూరియా ఇతర గ్రామాల రైతులకు బుకింగ్ అయిందంటూ,తమ గ్రామ రైతులకు యూరియా బుక్ కావడం లేదంటూ సొసైటీ కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేశారు. దీంతో సొసైటీ చైర్మన్ కూరపాటి శ్రీనివాసరావు నాని ఏవో రామ్మోహన్రావు, ఉన్నతాధికారులతో మాట్లాడి రైతులకి వెంటనే యూరియా అందించే ఏర్పాటు చేస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించుకున్నారు.

ఆరు గ్యారెంటీలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్

మధిర, సెప్టెంబర్ 1, వుదయం ప్రతినిధి:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నకల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తోందని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ అన్నారు.మంగళవారం మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ వంటి హామీలను అమలు చేయడంతో పాటు, ఆరు గ్యారెంటీల్లో లేని సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రభుత్వం చేపట్టిందన్నారు. మిగిలిన హామీలను సైతం అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రైతుల అభివృద్ధి, మహిళా సాధికారత, విద్య, వైద్యం, ఉద్యోగాలు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విమర్శలు చేసే ముందు బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు.కేసీఆర్‌ను విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డిది కాదని చెప్పడం సరికాదని, ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల్లో ఉన్న రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని విజయకుమార్ అన్నారు. కేసీఆర్ పాలనను ప్రశ్నించడానికి, ప్రభుత్వ నిర్ణయాలను విమర్శించడానికి రేవంత్‌రెడ్డికి పూర్తి రాజకీయ హక్కు ఉందన్నారు.ప్రోటోకాల్‌పై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన మనవడు

హిమాన్షు ఏ హోదాలో భద్రాచలంసీతారామచంద్రస్వామి వారి కల్యాణ వేడుకల్లో పట్టు వస్త్రాలు సమర్పించారో లింగాల కమల్‌రాజ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన దళితులకు మూడు ఎకరాల భూమి, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, నిరుద్యోగ భృతి, ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ తదితర హామీల్లో ఎన్ని అమలు చేశారో ముందుగా ప్రజలకు చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, బీఆర్ఎస్ నేతల ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిర్యాల వెంకటరమణ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు సూరంశెట్టి కిషోర్, పాటిబండ్ల సత్యంబాబు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు తూమాటి నవీన్‌రెడ్డి, రామాలయం కమిటీ చైర్మన్ వంగవీటి రాజశేఖర్, కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

శివాలయంలో మేయర్ దంపతుల ప్రత్యేక పూజలు

నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి సెప్టెంబర్ 1

నల్లగొండ పట్టణ కేంద్రంలో ఒంటి స్తంభం వద్ద శివాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ లో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు మంగళవారం డివిజన్ లో ఒంటి స్తంభం వద్ద శివాలయంలో మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ లోని అర్హులైన, అవసరం ఉన్న పేదలకు మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా డివిజన్లోని పేదలకు కళ్లద్దాలు పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకటేశ్వర్లును అభినందించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ

అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం నాయకులు, స్థానిక నాయకులు జెల్లా సత్తయ్య, దాసోజు వాసు, జి.లోహిత్, ఎండి నజర్ భాయ్, జి. పవన్, భాగ్యలక్ష్మి , మండల జ్యోతి ,ఉడత సత్యవతి, అశోక్, నాగరాజు ,సురేష్, గౌడ్, బషీర్, షఫీక్, చెన్నగోని వెంకన్న ,ప్రేమ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వరి సాగు చేసే రైతులు వివరాలను ఆన్లైన్ చేసుకోవాలి

వ్యవసాయ సహాయ సంచాలకులు పి, రవికుమార్

దమ్మపేట సెప్టెంబర్ 1 (వుదయం ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి ఓ నెంబర్ 528, తేదీ 24-08-2026 ప్రకారం ఏడు రకాల వరి విత్తనాలు బోనస్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన 7రకాల వరి సాగు చేసే రైతులు సాగు వివరాలు ఆన్ లైన్ చేసుకోవాలని విజ్ఞప్తి. బి పి టీ 5204, ఆర్ ఎన్ ఆర్ 15048 హెచ్ ఏం టి సోనా జై శ్రీరామ్ కె ఎన్ ఏం 1638, డబ్ల్యూ జి ఎల్ 44, కె ఎన్ ఏం 7715 రైతులు పైన పేర్కొన్న 7వరి సన్న రకాల విత్తనాలు ఏ డీలర్ దగ్గర కొనుగోలు చేసారో ఆయా డీలర్ల వద్ద వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలి. రైతులు తమ స్వంత విత్తనాలు వాడి పంట సాగుచేసే సందర్భంలో స్వీయ ధ్రువీకరణ ప్రభుత్వం ఇచ్చిన నమూనా లో చేయవలసివుంది. ప్రక్రియ ఆంతా సెప్టెంబర్ 10 వ తేదీ లోపు పూర్తిచేయాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఏఈవోలు, కేశవరావు, హరిబాబు, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలు, అబద్ధాలను ఎండగడతాం

లింగాల కమల్‌రాజు

మధిర, సెప్టెంబర్ 1, వుదయం ప్రతినిధి:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలు, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు లింగాల కమల్‌రాజు తీవ్రస్థాయిలో విమర్శించారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్లపై హామీలు ఇచ్చి, దేవుడి సాక్షిగా ప్రమాణాలు చేసి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.తెలంగాణ సాధకుడు కేసీఆర్ ఆదేశాలు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రభుత్వం పదవీకాలంలో సగానికి పైగా సమయం పూర్తయినా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. కళ్యాణలక్ష్మి , తులం బంగారం,రూ.4 వేల పింఛన్, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్, రైతు భరోసా, కౌలు రైతుల సహాయం, ఆడబిడ్డలకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందనిఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ పరిపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేసీఆర్, బీఆర్ఎస్ నాయకత్వంపై విమర్శలు చేస్తోందని అన్నారు. అసెంబ్లీలో కేటీఆర్,హరీశ్‌రావుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మంత్రులను మాట్లాడించాల్సిన పరిస్థితి కాంగ్రెస్‌కు ఏర్పడిందని ఎద్దేవా చేశారు.మిగిలిన కాలం

లోనైనా రాజకీయ విమర్శలు మాని 6 గ్యారెంటీలు, ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 2న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు, ఎమ్మార్వో కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వారం రోజుల పాటు వివిధ వర్గాల సమస్యలపై నిరసనలు చేపడతామని, మధిరలో జరిగే కార్యక్రమాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో బిక్కి కృష్ణ ప్రసాద్, చిత్తారు నాగేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, కనుమూరు వెంకటేశ్వరరావు, అరిగ శ్రీనివాసరావు, అప్పారావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, చావా వేణు, రంగిశెట్టి కోటేశ్వరరావు, ఆళ్ల నాగబాబు, ఉమామహేశ్వరరావు, నాగులవంచ రామారావు, కోన నరేంద్ర చిదిరాల, అబ్దుల్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గారూ.. మా వైపు చూడండి!

- **కల్లూరులో ఇళ్ల స్థలాల కోసం 3000 నిరుపేద కుటుంబాల ఆవేదన**
- **రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

కల్లూరు,సెప్టెంబర్ 1 (వుదయం ప్రతినిధి)

కల్లూరు పట్టణంలో సొంత ఇల్లు, కనీసం గూడు కట్టుకోవడానికి స్థలం లేక సుమారు 3,000 నిరుపేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత ఊరు ఇదే కావడంతో, ఇక్కడి నిరుపేదలు ఆయనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి, 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

క్యాబినెట్‌లో ముగ్గురు మంత్రులు ఉన్నా తీరని నిరీక్షణ

ఖమ్మం జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర క్యాబినెట్‌లో కీలకంగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, తమ జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నందున కల్లూరు పట్టణ ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుందని ఎంతో ఆశగా ఎదురుచూశారు. కానీ, ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేకపోవడంతో తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

సంక్షేమ పథకాలకు దూరంగా ఉండాల్సి వస్తుందని

స్థిర నివాసం, ఇళ్ల స్థలాలు లేకపోవడం వల్ల తాము రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలను కోల్పోతున్నామని బాధితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. "మంత్రి గారూ.. దయచేసి మా వైపు చూడండి" అంటూ ఆవేదనతో వేడుకుంటున్నారు.

ఎమ్మెల్యే చొరవ చూపాలని విజ్ఞప్తి

సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక చొరవ తీసుకుని ఈ సమస్యను మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కల్లూరు పట్టణంలోని సుమారు 3,000 మంది అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

శిరీష హత్య కు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

గంగారం సెప్టెంబర్ 1 వుదయం:

హైదరాబాదు లో నర్సింగ్ ఉద్యోగం చేస్తున్న ఊకె శిరీష అంతకుల ను కఠినంగా శిక్షించాలని మహబూబాబాద్ డివిజన్ కమిటీ సభ్యులు ఈక బిక్షం మంగళ వారం నాడు అన్నారు . గంగారం మండల కేంద్రంలో నిరసన తెలియజేసిన బిక్షం మాట్లాడుతూ నర్సింగ్ ఉద్యోగం చేసుకుంటూ శిరీష కు రాష్ట్ర రాజధాని లోనే రక్షణ లేకపోతే పాలకులు ఉన్నట్టా లేనట్టా అని ప్రశ్నించారు. కనీస స్థాయి రక్షణ చర్యలు చేపట్టని అనేక పని ప్రదేశాలు నరకాన్ని చూపిస్తున్నాయని అన్నారు. మాది ప్రజా ప్రభుత్వానికి చెబుతూ మూడు సంవత్సరాల బట్టి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం శిరీష సంఘటనతో నెలకొన్న దురదృష్టకర పరిస్థితులకు నిలువుటద్దం అన్నారు. మహిళా మంత్రులు ముఖ్యమైన శాఖలలో మహిళ అధికారులు ఉంటున్నహైదరాబాదులోనే ఈ దుస్థితి ఉండటం, మహిళల రక్షణ బాధ్యత కోసం రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టి ఇలాంటి అనాగరిక చర్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. భేటీ పడావో బచావో అంటున్న మోడీ ప్రభుత్వం మాటలు తప్ప చేతలలో మహిళా రక్షణకు చేసిన చర్యలేమి లేవని అన్నారు. ఆదివాసి మహిళ ఎన్నో ఆటంకాలను తట్టుకొని నిలబడి చదువును పూర్తిచేసి రాష్ట్ర రాజధానిలోఉద్యోగం చేయటానికి

అహరోత్రులు పడ్డ కష్టం ఈ పాలకులకు పట్టదా అని ఆయన ప్రశ్నించారు. ఆదివాసి గిరిజన దళిత బడుగు వర్గాల ప్రజలంటే తీవ్రంగా విమర్శించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజల పట్ల అనుసరిస్తున్న విధానాలపై సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన

బీజేపీ కార్యాలయంపై దాడికి నిరసనగా సంగారెడ్డిలో బైఠాయింపు

సంగారెడ్డి వుదయం :

భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంపై, నల్గొండ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై జరిగిన దాడులకు నిరసనగా ఐబీ నుంచి కొత్త బస్టాండ్ వరకు బీజేపీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు, రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఇటువంటి భౌతిక దాడులు జరగడం హేయమైన చర్య అని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, వాటిని ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులు, పార్టీపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.ప్రశ్నించే గొంతుకలను అణిచివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, తెలంగాణలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం, నల్గొండ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని ఆమె కోరారు. "ఇది ప్రజాపాలన కాదు.. రౌడీ రాజ్యం" అంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్‌పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు దోమల విజయ్‌కుమార్, కాసినివాసు, మందుల నాగరాజ్, యాదగిరి, అజయ్, ద్వారక రవి, శ్రీకాంత్, ప్రవీణ్ యాదవ్, చంటి, ప్రభు, గిరిధర్, అభినవ్, సాయి రెడ్డి, తులసి, ప్రకాష్ రెడ్డి, పవన్, మధు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రచార రోజులను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 01 (వుదయం బ్యూరో):

ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార రోజులను ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. మంగళవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ బి. చెన్నయ్యతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణ, ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 16 వరకు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. అందులో భాగంగా సెప్టెంబర్ 5, 6, 12, 13 తేదీలను ప్రత్యేక ప్రచార రోజులుగా నిర్ణయించామని, ఆ రోజుల్లో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) అందుబాటులో ఉంటారని చెప్పారు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అర్హులైన వారు ఫారం6 ద్వారా నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని, ఫారం7 ద్వారా పేర్ల తొలగింపు, ఫారం8 ద్వారా మార్పులు, చేర్పులు, సవరణలు చేసుకోవచ్చని వివరించారు. గతంలో ఎన్యూమరేషన్ ఫారాలు పొందని ఓటర్లు కూడా ఈ ప్రత్యేక రోజుల్లో ఫారం6 తో పాటు డిక్లరేషన్ ఫారాన్ని జత చేసి బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. ఓటర్లకు అవసరమైన సహాయం అందించేందుకు బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ లో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు హియరింగ్ కు హాజరయ్యేటప్పుడు తప్పనిసరిగా సంబంధిత ధ్రువపత్రాలు వెంట తీసుకురావాలన్నారు.రీహియరింగ్ కు ఒకసారి మాత్రమే అవకాశం ఉంటుందని, కాబట్టి అన్ని ఆధారాలను ముందుగానే సిద్ధం చేసుకొని హాజరు కావాలని సూచించారు.ప్రభుత్వం జారీ చేసిన పత్రాల్లో ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఎస్ఎస్సీ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ పత్రం వంటివి ప్రధాన ఆధారాలుగా పరిగణిస్తారని తెలిపారు. 2004 తర్వాత జన్మించిన వారు తల్లిదండ్రులిద్దరి ధ్రువపత్రాలతో పాటు తమ ఓటరు ఆధారాన్ని, 2004కు ముందు జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రికి సంబంధించిన ఆధారాన్ని సమర్పించాలని చెప్పారు.జిల్లాలో ఇప్పటివరకు దాదాపు లక్ష మంది ఓటర్లకు నోటీసులు అందజేశామని, ప్రతి ఒక్కరూ నిర్ణీత సమయంలోహియరింగ్ కు హాజరై సహకరించాలని కలెక్టర్ కోరారు.సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, డీటీ కల్పన, కాంగ్రెస్ నుండి హబీబ్, బీజేపీ నుండి నాగేంద్ర గౌడ్, టీడీపీ నుండి బాలకృష్ణ, వైఎస్సార్సీపీ నుండి ఎం.డి. హుస్సేన్, బీఆర్ఎస్, బీఎస్పీ నుండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరు 2BHK వాసులకు గుడ్ న్యూస్

కొత్త మాంసం దుకాణం ప్రారంభం..

వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (సెప్టెంబర్ 1)

రామచంద్రపురం మండలం తెల్లాపూర్ డివిజన్ కొల్లూరు 2BHK ఫేజ్2 వాసులకు అందుబాటులోకి నూతన మాంసం దుకాణం వచ్చింది. కొల్లూరు 2BHK ఫేజ్2 కాంప్లెక్స్3లోని షాప్ నెం.89లో దుకాణాన్ని ప్రారంభించారు. ప్రారంభ వారాన్ని పురస్కరించుకొని వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించారు. ప్రతి 1 కేజీ మాంసం కొనుగోలు చేసిన వారికి 4 గుడ్లను ఉచితంగా అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దుకాణంలో నాణ్యమైన తాజా చికెన్, తాజా మటన్‌తో పాటు గుడ్లు, లివర్, గిజార్డ్ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అదే విధంగా బిర్యానీ కూడా లభిస్తుందని తెలిపారు. కొల్లూరు 2BHK ఫేజ్2 వాసులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

అధికారులారా..తాగునీటిని కాపాడండి!

కొమురం భీమ్ కాలనీలో ప్రజారోగ్యానికి ముప్పు

వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (సెప్టెంబర్ 1)

రామచంద్రపురం మండలం తెల్లాపూర్ డివిజన్‌లోని కొమురం భీమ్ కాలనీలో తాగునీటి పైప్‌లైన్ వద్ద డ్రైనేజీ నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నీరు తాగునీటి పైప్‌లైన్‌లోకి కలిసే పరిస్థితి ఉండటంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. తాగునీటి పైప్‌లైన్‌కు సమీపంలో మురుగునీరు నిల్వ ఉండటంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే సమస్యను పరిశీలించి, తాగునీటి పైప్‌లైన్‌ను డ్రైనేజీ లైన్ నుంచి వేరు చేయడంతో పాటు మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి: జేఏసీ చైర్మన్ భావండ్ల వెంకటేష్

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 01 (వుదయం బ్యూరో):

సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలని, రెండో పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 6 డీఏలను తక్షణమే విడుదల చేయాలని జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ భావండ్ల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు మంగళవారం నాగర్ కర్నూల్ ఐడీఓసీ కార్యాలయం ముందు పెన్షన్ విద్రోహ దినాన్ని నిర్వహించారు.భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగుల భవిష్యత్తు అంధకారంలో ఉందని, పాత పెన్షన్ విధానమే శరణ్యమని అన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. డిమాండ్లు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో టీజీఈజేఏసీ అడిషనల్ సెక్రటరీ జనరల్ శ్రీధర్ శర్మ, కో చైర్మన్ మధుసూదన్ రెడ్డి, కోశాధికారి షర్ఫుద్దీన్, జేఏసీ సభ్యులు గోదరాజు, యార బాలరాజు, రాజు ఎస్టీఓ, సయ్యద్ నసీరుద్దీన్, దత్తాత్రేయరావు, కొట్ర బాలాజీ, మలిపెద్ది సురేష్ కుమార్, స్కైలాబ్, చెన్నకేశవులు, కరీముల్లా, రామకృష్ణ, కళ్యాణ కృష్ణారావు, మహిళా నాయకులు శివరత్నమ్మ, అరుణ, అలివేలు, శోభారాణి, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మేరామ యాడి నూతన ఆలయ నిర్మాణానికి నాగులు నాయక్ సహాయం

వెల్దండ సెప్టెంబర్1 (వు దయం)

మండల పరిధి లోని నగరగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ మేరామ యాడి నూతన ఆలయ నిర్మాణ పనులకు జిల్లా నాయకులు నాగులు నాయక్, తనవంతు సహాయంగా 100 బస్తాల సిమెంట్ అందించారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా ఆయన తన సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి సహకరించిన నాగులు నాయక్ గారికి గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లాలు నాయక్, పూజారి బిక్కు నాయక్, శ్రీను, వాస్య, కిష్టా, లోకిలాల్, గుండ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేసిన ఎం ఈ ఓ

తెలకపల్లి సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

తెలకపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు కే జీ బీ వీ చెందిన విద్యార్థునులకు మంగళవారం ఎం ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థునులకు సానిటరీ నాప్ స్కిన్ అన్ని పాఠశాలలో పంపిణీ చేస్తామని తెలిపారు. కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారిచే శానిటరీ నాప్ స్కిన్స్ అందించబడతాయన్నారు.3898 మంది విద్యార్థునులకు ఈ నాప్ స్కిన్ అందించబడతాయని తెలిపారు.

ఘోరంగా కేసీఆర్ నగర్ పాఠశాల పరిస్థితి!

పిల్లలు కూర్చోవడానికి స్థలం లేదా..? ఖాళీగా ఉన్న స్టోర్ రూమ్ ఎందుకు తెరవరు?

వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (సెప్టెంబర్ 1)

రామచంద్రపురం మండలం తెల్లాపూర్ డివిజన్ కేసీఆర్ నగర్ ఫేజ్ 02లోని పాఠశాల విద్యార్థులు మౌలిక వసతుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు సరిపడా గదులు లేకపోవడంతో తరగతులు నిర్వహించడం కష్టంగా మారిందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే అదే పాఠశాల నిర్వహిస్తున్న, కమ్యూనిటీ హాల్‌లో స్టోర్ రూమ్ ఖాళీగా ఉన్నప్పటికీ దానిని పాఠశాల అవసరాలకు ఎందుకు వినియోగించడం లేదని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఖాళీగా ఉన్న స్టోర్ రూమ్‌ను తెరిచి పాఠశాలకు కేటాయిస్తే విద్యార్థులు కూర్చోవడానికి కొంత మేరకు ఇబ్బందులు తొలగే అవకాశం ఉందని చెబుతున్నారు.పిల్లలు చదువుకునే పాఠశాలలో కనీస వసతులు లేకపోవడం చూస్తుంటే గొరెల మందల కన్నా ఘోరంగా పాఠశాల పరిస్థితి ఉందనే ఆవేదన వ్యక్తమవుతోంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి స్టోర్ రూమ్‌ను తెరిచి, GHMC నుంచి ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు హ్యాండ్ ఓవర్ చేసి, పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

టీటీడీ ఎస్‌వీబీసీ చైర్మన్ శ్రీ బి శ్రీధర్ వర్మ అధ్యక్షతన జరిగిన నాదనీరాజనం కళాబృందాల ఎంపిక కమిటీ సమావేశం

హైదరాబాద్:

తిరుపతిలోని ఎస్‌వీబీసీ ఛానెల్ కార్యాలయంలో మంగళవారం నాదనీరాజనం కార్యక్రమంలో ప్రదర్శనలు ఇచ్చే కళాబృందాల ఎంపిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టీటీడీ ఎస్‌వీబీసీ చైర్మన్ శ్రీ బి శ్రీధర్ వర్మ అధ్యక్షత వహించారు.కళా, సాంస్కృతిక రంగాల్లో నిపుణులైన సెలెక్షన్ కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. నాదనీరాజనం కార్యక్రమం కోసం ఎస్‌వీబీసీకి వచ్చిన దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. కళాబృందాలు పంపిన వీడియోలను వీక్షించి, వారి ప్రతిభ, ప్రదర్శన స్థాయి, కార్యక్రమానికి అనుకూలతను పరిశీలించారు.అక్టోబర్, నవంబర్ నెలల్లో నాదనీరాజనం కార్యక్రమంలో ప్రదర్శనలు ఇవ్వనున్న కళాబృందాలను కమిటీ ఎంపిక చేసింది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కళాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం, వివిధ విభాగాల మధ్య సమన్వయం వంటి అంశాలపై కూడా చర్చించారు.

సెలెక్షన్ కమిటీ సభ్యులు:

1. శ్రీ బి. శ్రీధర్ వర్మ - చైర్మన్, ఎస్‌వీబీసీ, టీటీడీ
2. పద్మశ్రీ కన్యాకుమారి అవసరాల - వయోలిన్ విద్వాంసురాలు, చెన్నై
3. పద్మశ్రీ ఆనంద శంకర్ జయంత్ - భరతనాట్యం కళాకారిణి, హైదరాబాద్
4. శ్రీ వేదాంతం రాధేశ్యామ్ - కూచిపూడి కళాకారుడు, కూచిపూడి
5. శ్రీ ముడిగొండన్ ఎస్.ఎన్. రమేష్ - వీణ విద్వాంసుడు, చెన్నై
6. పం. కైవల్య కుమార్ గురవ్ - హిందుస్తానీ శాస్త్రీయ గాయకుడు, ధార్వాడ్
7. శ్రీ నందకిశోర్ కపోటే - కథక్ కళాకారుడు, పుణే
8. ఎస్‌వీ మ్యూజిక్ కాలేజీ ప్రిన్సిపాల్
9. ఎస్‌వీబీసీ కన్వీనర్

సమావేశం అనంతరం వివిధ కళా రంగాల్లో నిపుణులైన సెలెక్షన్ కమిటీ సభ్యులను ఎస్‌వీబీసీ చైర్మన్ శ్రీ బి శ్రీధర్ వర్మ గారు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

పరిశుభ్రత పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

మహబూబ్ నగర్ సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారి వెంట చేపడుతున్న పరిశుభ్రత పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారం పరిశీలించారు. జాతీయ రహదారి వెంట కొనసాగుతున్న శుభ్రత పనులతో పాటు రహదారి మధ్య మీడియన్ లో మొక్కల పెంపకం, బారికేడింగ్, గడ్డి, పిచ్చిమొక్కల తొలగింపు, పరిసరాల పరిశుభ్రతకు సంబంధించిన పనులను ఆయన పరిశీలించారు.అనంతరం పనుల పురోగతిని సంబంధిత అధికారులతో సమీక్షించారు. జాతీయ రహదారి పరిసరాలు పరిశుభ్రంగా, సుందరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారి వెంట గుర్తించిన శుభ్రత పనులు, మొక్కలు నాటడం, బారికేడింగ్, గడ్డి తొలగింపు తదితర అన్ని పనులను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు.

ఇది బీసీ శ్మశానవాటికా.. లేక డంపింగ్ యార్డా?

ఐదు రోజుల్లో కార్యాచరణ ప్రకటించాలి.. రూ.2 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి...

లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం

బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్

తాండూరు నవంబర్ 1 వుదయం ప్రతినిధి

తాండూరులోని బీసీ శ్మశానవాటికల దుస్థితిపై బీసీ సంఘం తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన నేతృత్వంలో బీసీ సంఘం ప్రతినిధులు పాత తాండూరు, తాండూరులోని బీసీ శ్మశానవాటికలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా తాండూరు పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న బీసీ శ్మశానవాటిక తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని రాజ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల దుకాణాలు, ఇతర ప్రాంతాల నుంచి చెత్తాచెదారం తీసుకొచ్చి శ్మశానవాటికలో వేయడంతో అది క్రమంగా డంపింగ్ యార్డుగా మారిపోయిందని ఆరోపించారు. అదేవిధంగా మార్గంలో వెళ్లే వారు బహిరంగంగా మూత్ర విసర్జన చేయడం, మలవిసర్జన చేయడం వల్ల పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన, అపరిశుభ్ర వాతావరణం నెలకొందన్నారు. ముళ్లచెట్లు, కంపచెట్లు, పొదలు విపరీతంగా పెరిగిపోవడంతో శ్మశానవాటికలోకి వెళ్లేందుకు కూడా ఇబ్బందికరంగా మారిందన్నారు. "ఇది బీసీ శ్మశానవాటికా.. లేక డంపింగ్ యార్డా?" అని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను ప్రశ్నించారు.

ఏళ్లుగా విజ్ఞప్తులు.. పరిష్కారం శూన్యం

బీసీ శ్మశానవాటికల అభివృద్ధి కోసం గతంలో పలుమార్లు పాలకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, జిల్లా అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా శాశ్వత పరిష్కారం లభించలేదని రాజ్‌కుమార్ అన్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్వయంగా శ్మశానవాటికలను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కోరారు. తాండూరులోని బీసీ శ్మశానవాటికల అభివృద్ధికి రూ.2 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, ఐదు రోజుల్లోగా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ప్రభుత్వాన్ని బీసీ సంఘం తరపున డిమాండ్ చేశారు. కేవలం తాత్కాలికంగా శుభ్రం చేయడం కాకుండా ప్రహరీ, గేటు, పారిశుధ్యం, విద్యుత్, లైటింగ్, నీటి సౌకర్యం, షెడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించి శ్మశానవాటికలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు.ఐదు రోజుల్లోగా ప్రభుత్వం, అధికారులు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించకపోతే బీసీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కందుకూరి రాజ్‌కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు గడ్డం వెంకటేశ్, నాయి బ్రాహ్మణ సమాజం అధ్యక్షుడు పరమేశ్, బీసీ సంఘం ప్రతినిధులు మంతటి రాజు, నరహరి గోపాల్, నవీన్, శివ, రమేష్, రవి, సీను, కిరణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద మహిళ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 1....

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి నిరాశ్య రాలైన కమ్మరి రాధిక బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పిల్లుట్ల మాజీ సర్పంచ్ పెద్దపులి రవి వాలీబాల్ నేషనల్ ప్లేయర్ సంద్ర వినోద్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన కమ్మరి రాధిక ఇల్లు పూర్తిగా శిథిలమై నివసించేందుకు ఇల్లు లేకుండ పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు అదేవిధంగా గత సంవత్సరం లో కమ్మరి రాధిక భర్త కమ్మరి భాస్కర్ ఆటో డ్రైవర్ అప్పుల బాధతో ఉరివేసుకొని మృతి చెందగా అప్పటినుంచి కమ్మరి రాధిక కుటుంబ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని వారు తెలిపారు రాధిక కుటుంబ సమస్యలను తెలుసుకొని చలించిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా వాలీబాల్ నేషనల్ ప్లేయర్ సంద్ర వినోద్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గులయ్య గారి సుదర్శన్ బాసంపల్లి శ్రీధర్ గౌడ్ కామారం కిషోర్ రెడ్డి పిల్లి శివకుమార్ లింగోజిగూడ శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు

"హృదయం పవిత్రమైనప్పుడు త్రోవ విశాలంగా కనిపిస్తుంది"

శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్.....

వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 1....

మెదక్ జిల్లాశివ్వంపేట మండలం పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గురు పీఠం లో నేడు శ్రావణమాసం మంగళ వారం పురస్కరించుకొని దత్తాత్రేయ మహాస్వామికి షిరిడి సాయి బాబా కు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ పెదగౌని జిన్నారం శివకుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంమన మనసు ఎంత ప్రశాంతంగా ఉంటే మన ముందున దారి విశాలంగా ఉంటుంది అనే అంశం మీద ఇలా తెలిపారు.ఎంతో గొప్ప జీవన సందేశాన్ని తెలిపే సూక్తి.మన హృదయంలో స్వార్థం, అసూయ, ద్వేషం, కపటం వంటి మలినాలు ఉన్నప్పుడు చిన్న విషయాలే పెద్ద అడ్డంకులుగా కనిపిస్తాయి. కానీ హృదయం పవిత్రతతో, ప్రేమతో, నిజాయితీతో నిండినప్పుడు జీవితంలోని కష్టాల మధ్య కూడా ముందుకు వెళ్లే మార్గం కనిపిస్తుంది. మన దృష్టిని మార్చేది పరిస్థితులు కాదు; మన హృదయంలోని భావాలే. పవిత్రమైన మనసుకు ప్రతి మనిషిలో మంచితనం కనిపిస్తుంది, ప్రతి సమస్యలో ఒక పరిష్కారం కనిపిస్తుంది, ప్రతి కష్టంలో ఒక అవకాశం కనిపిస్తుంది. అందుకే—హృదయం స్వచ్ఛంగా ఉంటే,

ఆలోచనలు ఉన్నతంగా ఉంటాయి;

ఆలోచనలు ఉన్నతంగా ఉంటే, జీవిత మార్గం విశాలంగా కనిపిస్తుంది. ఈ మందిరానికి రావడంతో మా మనసు ఎంతో సంతోషంగా ఉందని భక్తులు వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి గృహ నిర్బంధంపై నాగర్ కర్నూల్ లో భగ్గుమన్న కమలం శ్రేణులు

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి):

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు అక్రమ అరెస్టు, గృహ నిర్బంధానికి నిరసనగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. జిల్లా పార్టీ కార్యాలయం వద్ద నల్ల కండువాలు ధరించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రతిపక్ష నేతల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజుగుల నాగేందర్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావును గృహ నిర్బంధం చేయడం ఇది రెండోసారి అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే అక్రమంగా నిర్బంధిస్తున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.అలాగే నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై దాడి చేయడం, వారి వృద్ధ తల్లిపై దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయ విభేదాలు ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలే తప్ప కుటుంబ సభ్యులను, ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకోవడం అత్యంత దురదృష్టకర

పోచమ్మ గుడికి 25 వేల రూపాయల ఫిరాలం

మాజీ జెడ్పిటిసి కి కృతజ్ఞతలు తెలిపిన చిన్నగొట్టిముక్ల గ్రామస్తులు....

వుదయం న్యూస్
శివ్వంపేట సెప్టెంబర్ 1....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామంలో కొత్త కాలనీలో పోచమ్మ గుడి నిర్మాణం కొరకు గ్రామ సర్పంచ్ సింగయ్యపల్లి నారాయణరావు గ్రామస్తులతో కలిసి ప్రముఖ సంఘ సేవకులు డైనమిక్ లీడర్ పేదల మనసు తెలుసుకున్న నాయకుడు ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించే మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తను కోరిన వెంబడే తన వంతు సహాయంగా గొట్టిముక్కుల కొత్త కాలనీ పోచమ్మ గుడికి 25 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అందుకున్న గ్రామస్తులు అడిగిన వెంబడే లేదనుకుంటా ఆయన సొంత కష్టార్జితంలో కొంత వెచ్చించి మా గ్రామ పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి 25 వేల రూపాయలు ఇచ్చినందుకు మా తరపున మా గ్రామం తరపున కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్. మాజీ ఎంపిటిసి నర్సింగ రావు. ఉపసర్పంచ్ పాపయ్య చారి. మాజీ ఎంపీటీసీ పట్నం కిష్టయ్య. నారాయణ గారి బాలరాజ్ గౌడ్. గుమ్మడి మల్లయ్య. గుద్దటి రాములు. గుమ్మడి చంద్రయ్య. సలీం. గౌస్. గుమ్మడి అనిల్. నారాయణ గారి మణి కుమార్ గౌడ్. గుమ్మడి శివకుమార్. గోని. పట్నం రాహుల్. షేక్ అప్రూవ్స్. రాజు. మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను అసెంబ్లీలో చర్చించి పరిష్కరించాలి

కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న

తాడూరు, సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి):

ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను ఈ నెల 7న జరిగే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి తక్షణమే పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తాడూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ అంతటి ప్రీతమ్ కు అందజేశారు. ఈ సందర్భంగా కాశన్న మాట్లాడుతూ రాత్రింబవళ్లు కష్టపడి వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. నెలకు రూ.18 వేల ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని, 2021 జూలైడిసెంబర్ వరకు పెండింగ్ లో ఉన్న 6 నెలల పిఆర్సీ అరియర్స్ విడుదల చేయాలని, లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఎన్సీడీ ఆన్ లైన్ పనులు, స్టూల్ డబ్బాలు మోయించడం వంటి అదనపు భారాలు మోపవద్దని, ఏఎన్సీ, పీఎన్సీ అసాధ్యమైన టార్గెట్స్ రద్దు చేయాలని, ఆదివారాలు, పండుగ రోజుల్లో సెలవులు ఇవ్వాలని, ఏడాదికి 20 సీఎల్స్, 6 నెలల వేతనంతో కూడిన మాతృత్వ సెలవులు ఇవ్వాలని కోరారు. రూ.50 లక్షల ప్రమాద ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో అర్హులైన ఆశాలకు ప్రమోషన్లు ఇవ్వాలని అన్నారు. లేనిపక్షంలో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఆశా వర్కర్లు పుష్పలత, పద్మజ, నాగమణి, ఇంద్ర, సుమతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలి మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేతా యాదవ్

నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా యోగా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత యాదవ్ అన్నారు.నారాయణపేట జిల్లా 7వ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత యాదవ్ పాల్గొని యోగా క్రీడా పోటీలలో నారాయణపేట జిల్లా విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. అంతకంటే ముందు విద్యార్థులు యోగాసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ అధ్యక్షులు ఎం అశోక్, ప్రధాన కార్యదర్శి కె ప్రవీణ్ కుమార్ ,పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు సురేష్,సంజీవరెడ్డి,ఆనంద్, వెంకటేష్, మల్లికార్జున్, నరసింహులు,బాలకృష్ణ. భారత్ స్వాభిమాన్ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర లాహోటి పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలపై బిఆర్ఎస్ నిరసన ర్యాలీ నేడు మర్రి ఆధ్వర్యంలో

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి):

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సెప్టెంబర్ 2 నాటికి 1000 రోజులు కావస్తున్న నేపథ్యంలో 6 గ్యారంటీలు, 420 హామీల అమలులో వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. "వెయ్యి రోజుల కాంగ్రెస్ అరాచక పాలన" పేరుతో ఈ నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేస్తామని అబద్ధపు ప్రచారంతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని, ఆ మోసాన్ని ప్రజల ముందు ఉంచేందుకే ఈ నిరసన అని పేర్కొన్నారు.వెయ్యి రోజులు ముగిసిన మొదటి రోజైన బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నేతృత్వం వహిస్తారని తెలిపారు.ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కొండాపూర్ లో డ్రైడే, ఫీవర్ సర్వే

మిరుదొడ్డి, సెప్టెంబర్ 1, వుదయం:

గ్రామస్తులందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని సర్పంచ్ జిగిరి అమర్ అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో మంగళవారం డ్రైడే తోపాటు ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి , వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలోని వీధుల్లో పర్యటించి గ్రామస్తులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వర్షపు నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుందని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎవరైనా అనారోగ్యం బారిన పడితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాస్కర్ పంచాయతి కార్యదర్శి బాలకిషన్ అంగన్వాడి టీచర్ అంజమ్మ, షమీం, జమున పలువురు పాల్గొన్నారు.

జవహర్ నవోదయ విద్యాలయాలలో ఖాళీ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

202728 విద్యా సంవ త్సరానికి జవహర్ నవోద య విద్యాలయాలలో 9వ, 11వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు లిటరల్ సెలెక్షన్ పరీక్ష 2027 నిర్వహించబడుతుందనీ జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభ మైందన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఎటువంటి దరఖాస్తు రుసుము లేకుం డా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చుననితెలిపారు.ఆన్లైన్ దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ ఈ నెల 30 వరకు గడువు ఉందని తెలిపారు. ఎల్ ఈ ఎస్ టి2027లో ఎంపికైన విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయ, వట్టెం గ్రామం, నాగర్ కర్నూల్ జిల్లాలోని విద్యాలయంలో చేరి విద్యను అభ్యసించడానికి అర్హులు అవుతారని ఆమె తెలిపారు. అర్హత, వయస్సు, విద్యార్హతలు, పరీక్ష విధానం ఇతర వివరాల కోసం సంబంధిత ప్రాస్పెక్టస్ను అధికారిక రిజిస్ట్రేషన్ పోర్టల్లో పరిశీ లించాలన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్ణీత గడువు లోగా ఆన్లైన్ దరఖాస్తును సమర్పించవలసిందిగ కోరారు.

ఎస్జీఎఫ్ క్రీడాపోటీల సందడి

ఎస్జీఎఫ్ క్రీడాపోటీల సందడి
కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు
- మండల స్థాయిలో ప్రారంభమైన పోటీలు
- క్రీడాకారుల్లో సంబరం

ఊర్కొండ న్యూస్ 1 వుదయం ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు ఊరుకొండ పేట జెడ్ పి హెచ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జీఎఫ్) క్రీడా పోటీలు ప్రారంభం కావడంతో పాఠశాలల్లో సందడి నెలకొన్నది. పాఠశాల క్రీడాపోటీలు కరోనా కారణంగా నిలిచి పోగా, మూడేళ్ల తర్వాత పునఃప్రారంభం కావడంతో సందడి నెలకొన్నది. శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి. చదువులో ఉండే ఒత్తిళ్లను విద్యార్థులు అధిగమించేందుకు క్రీడలు ఉపయోగపడతాయి. క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రభుత్వం వివిధ రకాల పోటీలను నిర్వహిస్తూ ఉంటుంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వివిధ స్థాయిల్లో క్రీడా పోటీలను నిర్వహిస్తూ ఉంటారు. అవకాశాలున్నప్పటికీ, ప్రభుత్వం అనుమతించలేదు. ఎస్జీఎఫ్ క్రీడలను దాదాపు 56 క్రీడాంశాల్లో నిర్వహించుకునే అవకాశం ఉంది. ఈ క్రీడలను అండర్ 14, అండర్ 17, విభాగాల్లో నిర్వహిస్తూ ఉంటారు. పాఠశాలలో క్రీడలను నిర్వహిస్తారు. ఈ క్రీడల నిర్వహణకు క్రీడాకారుల్లో ఉత్సాహం.. ఎస్జీఎఫ్ క్రీడల నిర్వహణకు శ్రీకారం చుట్టడంతో క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించనున్నారు. . క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదిగేలా. పాఠశాలల్లో ఎస్జీఎఫ్ క్రీడల నిర్వహణకు ప్రభుత్వం అనుమతించింది. ఊర్కొండ మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నాం. విద్యార్థులు కాస్త ఇబ్బంది పడుతున్నారు. ప్రాక్టీస్ పెరిగితే గాడిన పడతారు. ఎస్జీఎఫ్లో క్రీడాకారులను జాతీయ స్థాయికి ఎదిగేలా కృషి చేస్తాం. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి. ఎస్సై రమాదేవి. ఎంఈఓ అబ్దుల్ రహీం. జిహెచ్ఎం రామస్వామి. పి టీ.జగన్. మండలంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు. పాఠశాల సిబ్బంది ఊరుకొండ పేట గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్. ఉప సర్పంచ్ గ్రామ శ్రీనివాస్. యువకులు. పూర్వ విద్యార్థులు. వార్డ్ మెంబర్స్. నాయకులు. పాల్గొన్నారు

ప్రమాదాలకు పిలుపునిస్తున్న

డివైడర్ దిమ్మలు!

అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.. చిన్న తప్పిదం భారీ ప్రాణ నష్టానికి దారితీసే ప్రమాదం
చలాన్లపై ఉన్న శ్రద్ధ.. రోడ్డు భద్రతపై ఎందుకు లేదు?

జహీరాబాద్, సెప్టెంబర్ 1 (వుదయం):

జహీరాబాద్-రంజోల్ ప్రధాన రహదారిపై ప్రమాదం పొంచి ఉంది! రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్ కోసం వేసిన సిమెంట్ దిమ్మలు క్రమ పద్ధతిలో లేకుండా చెల్లాచెదురుగా పడి ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదం జరిగే వరకు అధికారులు మేల్కొరారా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అలాంటి ప్రధాన రహదారిపై డివైడర్ దిమ్మలను సక్రమంగా ఏర్పాటు చేయకుండా, అస్తవ్యస్తంగా వదిలేయడం ఎంతవరకు సమంజసమని వాహనదారులు నిలదీస్తున్నారు.ఒక చిన్నపాటి నిర్లక్ష్యం.. ఒక కుటుంబాన్ని విషాదంలోకి నెట్టే ప్రమాదం! ముఖ్యంగా రాత్రి వేళల్లో డివైడర్ దిమ్మలు స్పష్టంగా కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చలాన్లు వేయడంలో వేగం.. రోడ్డు భద్రతలో నిర్లక్ష్యం?

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు అధికారులు నిత్యం చలాన్లు విధిస్తున్నారు. అయితే ప్రజల ప్రాణాలకు సంబంధించిన రహదారి భద్రత విషయంలో మాత్రం ఇదే స్థాయి శ్రద్ధ ఎందుకు కనిపించడం లేదని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.రోడ్డు ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ప్రమాదం జరగకముందే ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత కాదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?

జహీరాబాద్-రంజోల్ రహదారిపై డివైడర్ దిమ్మలను వెంటనే క్రమబద్ధీకరించి, అవసరమైన చోట రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి రహదారిని సురక్షితంగా మార్చాలని వాహనదారులు కోరుతున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడిన తర్వాత చర్యలు తీసుకోవడం కాదు.. ప్రమాదం జరగకముందే మేల్కొని నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

31 రోజుల ఉచిత మహిళల

కుట్టు శిక్షణ ప్రారంభం

సిద్దిపేట, సెప్టెంబర్ 1 (వుదయం బ్యూరో)

యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో 31 రోజుల పాటు నిర్వహించే మహిళల ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహణ సంచాలకులు సీహెచ్. రమేశ్, అదనపు నిర్వహణ సంచాలకులు సుధీర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ మహిళలు నైపుణ్యాలను పెంచుకుని ప్రభుత్వం, బ్యాంకులు అందించే రుణ సదుపాయాల ద్వారా స్వయం ఉపాధి కేంద్రాలను నెలకొల్పి ఆర్థికంగా సొంత కాళ్లపై నిలబడాలని పిలుపునిచ్చారు. శిక్షణ సంస్థ సంచాలకులు గేము నాయక్ మాట్లాడుతూ, ఈ శిక్షణలో కుట్టు పనితో పాటు వ్యాపార నిర్వహణ, అంగడి మద్దతు, బ్యాంకింగ్ అంశాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. అంతేకాకుండా త్వరలోనే మగ్గం పనులు, పాడి పశువుల పెంపకం, పుట్టగొడుగుల పెంపకంలో కూడా ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సంస్థ సిబ్బంది నజీమ్, నాగరాజు, స్వప్న, ప్రశాంత్ మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు.

జహీరాబాద్ ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు ఏకమవుతున్న పాత్రికేయ సంఘాలు

12 ఏళ్లుగా కొనసాగుతున్న ప్రయత్నాలు.. కలగానే మిగిలిన ప్రెస్ క్లబ్
రైతు వేదికలు, కుల సంఘాలకు స్థలాలు కేటాయిస్తే.. ప్రెస్ క్లబ్కు ఎందుకు స్థలం కేటాయించరు?

జహీరాబాద్, సెప్టెంబర్ 1 (వు దయం)

జహీరాబాద్ పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలనే పాత్రికేయుల చిరకాల డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది. గత 12 ఏళ్లుగా ప్రెస్ క్లబ్ సెంటర్ కోసం పాత్రికేయ సంఘాలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఇప్పటివరకు ఆ ప్రయత్నాలు కార్యరూపం దాల్చకపోవడంతో జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో, అధికార యంత్రాంగం దృష్టికి సమస్యలను తీసుకెళ్లడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయా ప్రెస్ సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు. అలాంటి నాలుగో స్థంభంగా భావించే మీడియా ప్రతినిధులకు శాశ్వత ప్రెస్ క్లబ్ కోసం స్థలం లేకపోవడం విచారకరమని వారు అంటున్నారు.జహీరాబాద్ ప్రాంతంలో రైతు వేదికలకు, వివిధ కుల సంఘాలకు స్థలాలు కేటాయించినప్పటికీ, ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు మాత్రం ఇప్పటివరకు స్థలం కేటాయించకపోవడం పట్ల పాత్రికేయ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.పట్టణంలో పనిచేస్తున్న వివిధ ప్రెస్ సంఘాలు రాజకీయ, వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి జహీరాబాద్ పట్టణంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని కేటాయించి, భవన నిర్మాణానికి సహకరించాలని ఆయా పాత్రికేయ సంఘాలు కోరుతున్నాయి.12 ఏళ్లుగా కలగానే మిగిలిన ప్రెస్ క్లబ్ కలను ఇప్పటికైనా సాకారం చేయాలని పాత్రికేయులు డిమాండ్ చేస్తున్నారు.

ఎరువుల బుకింగ్ యాప్పై రైతులకు అవగాహన కల్పించాలి

ప్రతి ఎరువుల దుకాణం వద్ద యాప్ వినియోగంపై బోర్డు ఏర్పాటు చేయాలి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల, సెప్టెంబర్ 01 (వుదయం కరస్పాండెంట్)

రైతులు యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ తదితర ఎరువులను కొనుగోలు చేసేటప్పుడు 'ఫ్రేమ్వర్క్స్ ఫర్ ఫర్టిలైజర్' యాప్ను వినియోగించేలా వారికి విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను, ఎరువుల దుకాణాల నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం శాంతినగర్లోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల విక్రయాలు, అందుబాటులో ఉన్న వివిధ రకాల విత్తనాలు, ఎరువుల వివరాలను దుకాణాల యజమానులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎరువుల బుకింగ్ యాప్పై అవగాహన కల్పించేందుకు ప్రతి దుకాణం వద్ద యాప్ వినియోగానికి సంబంధించిన సమాచార బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని, విక్రయాల విషయంలో నిబంధనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటనలో ఏడీఏ శివనాగిరెడ్డి, ఎంఏఓ రాధ, ఏఈఓలు విమల, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తూకపు యంత్రాలకు ధ్రువీకరణ ముద్రలు తప్పనిసరి

ధ్రువీకరణ లేని ఎలక్ట్రానిక్ త్రాసులపై 5 కేసులు నమోదు

గద్వాల, సెప్టెంబర్ 01 (వుదయం కరస్పాండెంట్)

వినియోగదారులకు సరైన తూకం అందించేందుకు ప్రతి ఎలక్ట్రానిక్ తూకపు యంత్రానికి ధ్రువీకరణ ముద్ర తప్పనిసరిగా ఉండాలని జిల్లా తూనికలు, కొలతల అధికారి రవీందర్ తెలిపారు. గద్వాల పట్టణంలోని పలు మటన్, చికెన్ దుకాణాల్లో తూనికలు, కొలతల శాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా వినియోగదారులు కొనుగోలు చేసిన మటన్, చికెన్ను అధికారులు పునఃతూకం వేసి, దుకాణదారులు పేర్కొన్న బరువుతో సరిపోల్చి పరిశీలించారు. దీంతో నిబంధనల ప్రకారం 5 కేసులు నమోదు చేసినట్లు జిల్లా తూనికలు, కొలతల అధికారి తెలిపారు.దుకాణ యజమానులు వినియోగదారులకు సరైన తూకం అందించాలని, తమ ఎలక్ట్రానిక్ త్రాసులను సంబంధిత శాఖ ద్వారా తనిఖీ చేయించి తప్పనిసరిగా ధ్రువీకరణ ముద్ర వేయించుకోవాలని సూచించారు. ప్రతి త్రాసు వద్ద వినియోగదారులు తూకాన్ని స్వయంగా సరిచూసుకునేలా ప్రమాణ బరువులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ ధ్రువీకరణ లేకుండా తూకపు యంత్రాలను వినియోగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రవీందర్ హెచ్చరించారు. తనిఖీల్లో తూనికలు, కొలతల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి

విధులకు గైర్హాజరైన వైద్య సిబ్బందికి షోకాజు నోటీసులు
ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

వడ్డేపల్లి, సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, ప్రణాళికాబద్ధంగా చదువుతూ ముందుకు సాగాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. మంగళవారం వడ్డేపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి విద్యా ప్రగతిని తెలుసుకున్నారు. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో సాధించిన మార్కులపై ఆరా తీశారు. ప్రణాళికతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థినులకు సూచించారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తులు, రాతపుస్తకాలు, పాఠ్య పుస్తకాల పంపిణీపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్లోని సరుకుల నిల్వలను తనిఖీ చేశారు. వాష్రూమ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు పర్యావరణహిత క్రాఫ్ట్ వస్తువులతో తయారు చేసిన రాఖీని కలెక్టర్కు కట్టారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

శాంతినగర్లోని 10వ వార్డు పోలింగ్ స్టేషన్ నంబర్ 174లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లందరికీ నోటీసులు అందించి, నిర్దేశిత తేదీల్లో విచారణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని కలెక్టర్ కోరారు.

గైర్హాజరైన వైద్య సిబ్బందిపై చర్యలు

అనంతరం వడ్డేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ను పరిశీలించగా పలువురు విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, ఇద్దరు సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ సంధ్య కిరణ్మయితో చరవాణిలో మాట్లాడి ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా సిబ్బంది విధులకు క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో వడ్డేపల్లి తహసీల్దార్ శివకుమార్, ఉప తహసీల్దార్ వేణుగోపాల్ రెడ్డి, కేజీబీవీ ప్రత్యేక అధికారి పద్మావతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయలేని రేవంత్ రెడ్డి

వెంటనే రాజీనామా చేయాలి

గజ్వేల్ బిఆర్ఎస్ ఇంఛార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**గజ్వేల్, సెప్టెంబర్ 1 (వుదయం ప్రతినిధి

ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీస్, మైనార్టీ మహిళలు

సంగారెడ్డి వుదయం

రాఖీ పౌర్ణమి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మీయత, సోదరభావం వెల్లివిరిసింది. బ్రహ్మకుమారీస్‌తో పాటు మైనార్టీ మహిళలు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి రాఖీ కట్టి, రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, ప్రేమాభిమానాలకు ప్రతీక అని చింత ప్రభాకర్ అన్నారు.బ్రహ్మకుమారీస్, మైనార్టీ మహిళలు ఎమ్మెల్యేకు రాఖీ కట్టి తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో ఆత్మీయంగా మాట్లాడారు..

గ్రామాభివృద్ధికి దోహదపడే పనులకే ప్రాధాన్యం

వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్‌పై గౌతాపూర్‌లో గ్రామసభ

– సర్పంచ్ జె.సృజన మహేష్

తాండూరు నవంబర్ 1
వుదయం ప్రతినిధి:-

తాండూరు మండలం గౌతాపూర్ గ్రామ పంచాయతీలో మంగళవారం వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ పనులపై గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ సృజన మహేష్ జె. అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామంలో చేపట్టాల్సిన కొత్త పనుల గుర్తింపు, అభివృద్ధి ప్రణాళికపై చర్చించారు.గ్రామంలో ఇప్పటికే చేపట్టిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన పనులపై సర్పంచ్, అధికారులు, గ్రామస్తులు చర్చించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి, స్థానికులకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామానికి దీర్ఘకాలికంగా ఉపయోగపడే ఆస్తులు, మౌలిక వసతులు ఏర్పడేలా పనులను ఎంపిక చేయాలని గ్రామస్తులు కోరారు.

రైతులు, ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యం

సర్పంచ్ సృజన మహేష్ జె. మాట్లాడుతూ గ్రామంలోని రైతులు, ప్రజలకు ఉపయోగపడే పనులను గుర్తించి చేపట్టాలని అధికారులను కోరారు. అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసి, వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ కింద చేపట్టేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఈ మిషన్ ద్వారా గ్రామంలో

చేపట్టే పనులతో ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి మరింత ఊతం లభించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.గతంలో చేపట్టిన పనులు,ప్రస్తుతం చేపడుతున్న పనులపై కూడా సమావేశంలో సమీక్షించారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

గ్రామసభలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ సృజన మహేష్ జె. తెలిపారు. ప్రజల అవసరాలు, గ్రామ ప్రాధాన్యతలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి పనుల ఎంపిక చేపట్టాలని అధికారులు సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు నాగప్ప, సంబంధిత అధికారులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంజీవ యాదవ్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి

వెల్దండ సెప్టెంబర్1 (వు దయం)

కాంగ్రెస్ యువ నాయకుడు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని కేఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు వేడుకల్లో ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పలువురు నేతలు అభిమానులు యువత ప్రత్యేకంగా తయారుచేసిన కేకు ను సంజీవ యాదవ్ చేత కట్ చేయించి తినిపించారు కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భూపతి రెడ్డి , బచ్చు రామకృష్ణ, మట్ట వెంకటయ్య గౌడ్, హరి కిషన్ నాయక్, జక్కుల చిన్న జంగయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పుల్లయ్య నారాయణ, అలీ సాబ్, రషీద్, పూల్ సింగ్, అంజయ్య, శ్రీనివాస్,, తో పాటు పలు గ్రామాల సర్పంచులు, గిరిజన నేతలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ఎస్ఐ వెంకటేశ్వర్లు

నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 01(వుదయం ప్రతినిధి)

రోడ్డు భద్రతా నిబంధన లు పాటిస్తూ ప్రతి ఒక్కరూ సురక్షితంగాప్రయాణించాలని నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు సూచిం చారు.మంగళవారం నారా యణపేట పట్టణంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో పోలీసులు ముమ్మ రంగా వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదా రులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వినియోగం, డ్రైవిం గ్ సమయంలో మొబైల్ ఫోన్‌ఉపయోగించకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపకుండా తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించా రు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసు కునే అవకాశం ఉందని హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవిం చే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలని, కారులో ప్రయాణిం చే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, డ్రైవింగ్ సమ యంలో సెల్‌ఫోన్ వినియో గం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామనితెలిపారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లల భద్రతను దృష్టిలో ఉంచు కుని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఆయన కోరారు.

పాలమాకులలో జై గౌడ్ ఉద్యమం గ్రామ కమిటీ ఏర్పాటు

నంగునూరు సెప్టెంబర్ 01 వుదయం

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో గౌడ సంఘం సభ్యుల సమక్షంలో జై గౌడ్ ఉద్యమం ఆధ్వర్యంలో విలేజ్ కమిటీని ఏర్పాటు చేశారు. జై గౌడ్ ఉద్యమం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంధపు హరి గౌడ్, ముస్మిర్ పరుశురాం గౌడ్ సమక్షంలో నూతన కమిటీని ప్రకటించారు.నూతన కమిటీగా జై గౌడ్ ఉద్యమం పాలమాకుల గ్రామ అధ్యక్షుడిగా దుంబాల ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా రంగు రమేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడిగా యాదండ్ల శివ గౌడ్, యూత్ ఉపాధ్యక్షుడిగా యాదండ్ల చిన్న బాల నర్సింలు గౌడ్లను నియమించారు.ఈ సందర్భంగా జైగౌడ్ ఉద్యమం నాయకులు మాట్లాడుతూ గౌడ పెద్దలను గౌరవిస్తూనే యువతకు ప్రాధాన్యత కల్పించడం ద్వారా గౌడ సమాజ అభివృద్ధి, ఐక్యత, రాజకీయ అవకాశాలను మరింత బలోపేతం చేయవచ్చని అన్నారు. గౌడుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ, సమాజానికి చెందిన ఎక్కువ మందిని చట్టసభల్లోకి తీసుకువెళ్లే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణ గౌడ్, మహారాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు సిల్వర్ నారాయణ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గన్నేబోయిన చంద్రం గౌడ్తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కలిసి ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.

అన్ని జిల్లాల్లో జిల్లా అధ్యక్షులు, యువత అధ్యక్షుల కమిటీల్లో అవసరమైన మార్పులు, చేర్పులు చేపట్టి, ఉద్యమం కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడంతో పాటు కొత్తవారికి అవకాశాలు కల్పించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు నాయకులు తెలిపారు.అదేవిధంగా గౌడ పెద్దలు, యువత, మహిళలు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రచార కమిటీతో పాటు వివిధ విభాగాలకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గౌడ సమాజ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాలమాకుల గ్రామంలో కమిటీ ఏర్పాటుకు సహకరించిన గౌడ సంఘం సభ్యులందరికీ జై గౌడ్ ఉద్యమం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయుల హక్కుల కోసం గళమెత్తిన పీఆర్టీయూ

ఇందిరా పార్క్ ధర్నాకు కదిలిన తాండూరు మండల పి ఆర్ టి యు అధ్యక్షులు జొన్నల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో

తాండూరు నంబర్ 1
వుదయం ప్రతినిధి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద పీఆర్టీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు తాండూరు మండల పీఆర్టీయూ నాయకులు జొన్నల వినోద్ కుమార్ ఉపాధ్యాయులు భారీగా తరలివెళ్లారు.తాండూరు మండల పీఆర్టీయూ శాఖ అధ్యక్షులు జొన్నల వినోద్ కుమార్, కార్యదర్శి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ధర్నాలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు బయలుదేరింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం పీఆర్టీయూ చేపట్టిన ఉద్యమానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు.

సమగ్ర భూ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి

*** ఏళ్ల తరబడిగా ఉన్న సమస్యలను పరిష్కరించుకుందాం**

**** తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

యాలాల సెప్టెంబర్1
వుదయం ప్రతినిధి :-

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించనున్న సమగ్ర భూ సర్వేను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం యాలాల మండల పరిధిలోని లక్ష్మీ నారాయణపూర్ గ్రామంలో సామగ్ర భూసర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూ సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు సమగ్ర భూ సర్వే కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు. ఈ సర్వే కార్యక్రమానికి రైతులందరూ సహకరించి వారి సమస్యలను శాశ్వత పరిష్కారం చేసుకోవాలని సూచించారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తాండూరు ఆర్డీవో అనిత మాట్లాడుతూ భూ సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. సమగ్ర సర్వే కార్యక్రమంలో భూములకు సర్వే నంబర్లు మారుతాయని తెలిపారు. ఈ సర్వే ద్వారా రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో ఉన్న సమస్య రైతు సర్వే నెంబరు

ఒక దగ్గర ఉండి భూమి ఒక దగ్గర ఉందని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి ఈ సర్వేలో రైతులకు చక్కటి అవకాశమని తెలిపారు. ఈ సమగ్ర సరదాగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని అన్నారు.. కావున రైతులందరూ సమగ్ర సర్వే కార్యక్రమానికి సహకరించి వారి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాలాల పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి. గ్రామ సర్పంచ్, యాలాల తాసిల్దార్ గాయత్రి, తాండూర్ నియోజకవర్గం సర్ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు, యాలాల మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు భీమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతు ముదిరాజ్, తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డీఎల్పీఓగా రతన్ సింగ్

ఇన్‌చార్జి బాధ్యతలు ప్రవీణ్ కుమార్ దీర్ఘకాలిక సెలవుపై

తాండూరు నవంబర్ 1
వుదయం ప్రతినిధి

తాండూరు డివిజన్ డీఎల్పీఓగా రతన్ సింగ్ ఇన్‌చార్జి బాధ్యతలు మంగళవారం స్వీకరించారు. డివిజన్ డీఎల్పీఓగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో రతన్ సింగ్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.ఈ మేరకు రతన్ సింగ్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. డివిజన్ పరిధిలోని విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను అందించేందుకు కృషి చేస్తానని రతన్ సింగ్ తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు రతన్ సింగ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విస్తృత పర్యటన

ప్రజా కార్యక్రమాలు.. కౌన్సిల్ సమావేశం.. విద్యార్థులకు బహుమతులు.. లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తాండూర్ సెప్టెంబర్ 01
వుదయము ప్రతినిధి

తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి నేడు బుధవారం, 0209 2026న తాండూరు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

పర్యటన వివరాలు:

ఉదయం 10:00 గంటలకు:
తాండూరు పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నిర్వహించే వైస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు.

ఉదయం 10:30 గంటలకు:
తాండూరు మున్సిపల్ కార్యాలయంలో జరిగే సాధారణ కౌన్సిల్ సమావేశంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 2:00 గంటలకు:
మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తారు.

మధ్యాహ్నం 3:00 గంటలకు:
తాండూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తారు.

ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, ఉప సర్పంచులు, లబ్ధిదారులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొని విజయవంతం చేయాలని క్యాంప్ కార్యాలయంలో ఒక ప్రకటనలో తెలిపారు

ప్రశ్నించిన వారిపై కేసులా?

బీజేపీ హఠావో - దేశ్ బచావో: నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ నిరసన, మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 01 (వుదయం బ్యూరో):

ప్రశ్నించిన వారిపై కేసులు పెడతారా అంటూ బీజేపీ హఠావో దేశ్ బచావో ని నాదాలతో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం హోరెత్తింది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు.

ఏఐసీసీ నేత రాహుల్ గాంధీపై అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం సాయంత్రం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ 12 ఏళ్ల మోడీ పాలనలో దేశంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. విద్యార్థులకు అండగా నిలిచిన రాహుల్ గాంధీపై యూపీలో బీజేపీ అనుబంధ సంస్థల ఫిర్యాదుతో కేసు పెట్టడం దారుణమని, కేంద్రం ప్రశ్నించే గొంతులను అణచివేస్తోందని

మండిపడ్డారు.

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ దేశంలో దళితులు రాజకీయాలు చేయొద్దా అని ప్రశ్నించారు. బీజేపీ కుల వ్యవస్థలను ప్రేరేపిస్తూ రాజకీయాలు చేస్తోందని, ప్రజాస్వామ్య ఉద్యమాలకు ప్రధాని కళ్లు తెరవాలని, దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుల రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర కుమార్, పట్టణ అధ్యక్షులు జక్కరాజు కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వంకేశ్వరం నిరంజన్, జెట్టి ధర్మరాజు, పొడుగు శ్రీనివాసులు, ఖాదర్, క్రాంతి కుమార్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు షీ టీమ్స్ నిరంతర సేవలు

వేధింపులు ఎదురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలి

ఎస్పీ టి. శ్రీనివాసరావు

గద్వాల, సెప్టెంబర్ 01 (వుదయం కరస్పాండెంట్)

మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వేధింపులు లేదా ఇతర ఇబ్బందులు ఎదుర్కొంటే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు సూచించారు. మహిళల రక్షణ కోసం జిల్లాలో షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీమ్స్ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు, బాలికలపై లైంగిక వేధింపులు వంటి ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే షీ టీమ్స్‌ను ఆశ్రయించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఆగస్టులో 10 అవగాహన కార్యక్రమాలు

జిల్లా వ్యాప్తంగా ఆగస్టు నెలలో షీ టీమ్స్ ఆధ్వర్యంలో 10 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలు, యువతులు, బాలికలకు భద్రతా చర్యలపై అవగాహన కల్పించినట్లు ఎస్పీ తెలిపారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

16 పెట్టీ కేసులు నమోదు

ఆగస్టు నెలలో షీ టీమ్స్‌కు 2 ఫిర్యాదులు అందగా వాటిపై చర్యలు తీసుకున్నామని, అదేవిధంగా 16 పెట్టీ కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. జిల్లాలో 85 హాట్‌స్పాట్‌లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, 15 మంది పోకిరీలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యుల సమక్షంలో 17 కౌన్సెలింగ్‌లు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మహిళలు, యువతులు, బాలికలను వేధించే వారిపై షీ టీమ్స్ నిరంతరం నిఘా కొనసాగిస్తాయని, మహిళలను ఇబ్బందులకు గురిచేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. నేరుగా పోలీసులను సంప్రదించలేని వారు 8712670312 నంబర్‌కు లేదా డయల్ 112కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఒంటరిగా ప్రయాణించే మహిళలు TSAFE యాప్‌ను వినియోగించుకోవాలని, ప్రయాణ సమయంలో భద్రతకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ సూచించారు. "మహిళల భద్రతకు గద్వాల్ పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారు. మహిళలను వేధించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవు" అని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు.

రేషన్ గడువు పెంపు

సద్వినియోగం చేసుకోవాలని కేసీఆర్ నగర్ డీలర్ల సూచన..

వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (సెప్టెంబర్ 1)

ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వం మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తోంది. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు అందిస్తున్నారు. రేషన్ తీసుకునే గడువును సెప్టెంబర్ 5వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ అవకాశాన్ని కొల్లూర్ కేసీఆర్ నగర్ ఫేజ్ 1, 2, 3 ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రేషన్ షాప్ డీలర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్టీసీ బస్సులో కండక్టర్ల 'రాచరికం'

మానవత్వానికి స్థానం లేదు.. టిఫిన్ బ్యాగ్‌కే రాజభోగం!

జనం నిలబడి రోదిస్తుంటే.. సిబ్బంది సీట్ల సీజ్‌తో వికృతానందం!

'మంత్రాలయం' బస్సు (TS 06Z 0157)లో దాదాగిరి.. ఆర్టీసీ అధికారుల నిద్రమత్తు ఎప్పుడు వదులుతుంది?

గద్వాల సెప్టెంబర్ 01 (వుదయం బ్యూరో)

ప్రజా రవాణా వ్యవస్థను నమ్ముకున్న సామాన్యుడిని ఆర్టీసీ సిబ్బంది పీల్చి పిప్పి చేస్తున్నారు. 'ప్రయాణికుడే మా దేవుడు' అనే ఆడంబర ప్రకటనలు కేవలం డిపో గోడలపై రాసుకునే రంగుల ముచ్చటగానే మిగిలిపోయాయి. అసలు సిసలు దేవుళ్లయిన ప్రయాణికులను కాళ్ల దగ్గర నిలబెట్టి, తమ స్వార్థం కోసం సీట్లను ఆక్రమించుకుంటున్న కొందరు సిబ్బంది వైఖరి అరాచకానికి పరాకాష్టగా మారింది. గద్వాల నుంచి మంత్రాలయం వెళ్లే ఆర్టీసీ బస్సు (నంబర్: TS 06Z 0157)లో కండక్టర్ల 'సీట్ల దందా' ప్రయాణికుల రక్తాన్ని మరిగిస్తోంది. కూర్చుంటే నేరమా? బలవంతపు ఖాళీ! టికెట్ కొనుగోలు చేసి, అలసట తీర్చుకుందామని సీట్లో కూర్చున్న ప్రయాణికులపై కండక్టర్లు ఎగిరిపడుతున్నారు. "ఈ సీటు మాది.. మర్యాదగా లేచి పో!" అంటూ దౌర్జన్యానికి దిగుతున్నారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు అని కూడా చూడకుండా ప్రయాణికులను బలవంతంగా లేపివేసి, ఆ సీట్లను తమ 'సొంత ఆస్తి'లా మార్చుకోవడం ఏ రకమైన క్రమశిక్షణ? సంస్థ ఆదాయానికి గండి కొడుతూ, ప్రయాణికులను కనీస మానవత్వం లేకుండా వేధించే హక్కు వీరికి ఎవరిచ్చారు? మనిషి చావుకొస్తుంటే.. టిఫిన్ బాక్స్‌కు సింహాసనమా? సిబ్బంది బాధ్యతారాహిత్యం ఎంతటి బరితెగింపు స్థాయికి చేరిందంటే.. బస్సులో కనీసం నిలబడటానికి చోటులేక జనం ఉక్కిరిబిక్కిరి అవుతుంటే, కండక్టర్ గారు తన లంచ్ బాక్స్ బ్యాగ్‌ను ఒక సీట్లో భద్రంగా అమర్చి మహారాజాలా నిలబెట్టారు! ఒక మనిషి కూర్చుంటే సంస్థకు రాబడి వస్తుంది.. కానీ, మనిషి కంటే కండక్టర్ టిఫిన్ బ్యాగే ముఖ్యమై పోయిందా? ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ, అదే ప్రజలను పశువుల కంటే హీనంగా చూడటం సిబ్బంది కొవ్వెక్కిన ప్రవర్తనకు అద్దం పడుతోంది. నిద్రమత్తులో యాజమాన్యం.. చర్యలు తీసుకోకపోతే ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం! నిబంధనల పుటలు కేవలం సామాన్యుడిని పీడించడానికేనా? సిబ్బంది చేసే ఈ

దోపిడీలు, అరాచకాలు అధికారులకు కనిపించడం లేదా? అని బాధితులు నిప్పులు చెరుగుతున్నారు. బస్సు నంబర్ TS 06Z 0157లో సాగుతున్న ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి, సదరు కండక్టర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో డిపో ముట్టడికి వెనుకాడబోమని హెచ్చరిస్తున్నారు!

వీరభద్ర దేవాలయంలో ఘనంగా హనుమాన్ చాలీసా పార

పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం

ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

మునగాల, సెప్టెంబర్ 01 (వుదయం):

పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉండగలరని మునగాల మండల ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్ అన్నారు. మంగళవారం మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బందితో కలిసి నిర్వహించిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్, ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వర్షాకాలంలో ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది, వాటి ద్వారా వివిధ రకాల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినియోగంలో లేని కూలర్లలో నీటిని తొలగించాలని, మరుగుదొడ్ల గాలి గొట్టాలకు మెష్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఇంటి ఆవరణలో నీరు నిలిచే గాబులు, కొబ్బరి బోండాలు, రోళ్లు, పాత టైర్లు, ప్లాస్టిక్ గ్లాసులు, పూల కుండీలు తదితరాలను ఎప్పటికప్పుడు పరిశీలించి, అవసరం లేని చెత్తాచెదారాన్ని గ్రామ పంచాయతీ కార్మికులకు అందించాలని సూచించారు. ఇళ్లలో నీరు నిల్వ చేసుకునే పాత్రలను వారానికి ఒకసారి పూర్తిగా ఖాళీ చేసి శుభ్రం చేసి, ఆరబెట్టిన అనంతరం తిరిగి నీటిని నింపుకోవాలని చెప్పారు. పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, బోదకాలు, మెదడువాపు వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించవచ్చని ఎంపీడీవో తెలిపారు. గ్రామస్తులు ఆరోగ్య సిబ్బందికి సహకరించి, జ్వరం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. శుశాంక్, సబ్‌యూనిట్ ఆఫీసర్ సముద్రాల సూరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వర్గాల వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎం.డి. జావీద్, ఏఎన్ఎం సరిత, ఆశా వర్కర్లు మర్తమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన భద్రత

ఎస్ఐ రాజేష్

దమ్మపేట (సెప్టెంబర్ 01) (వుదయం ప్రతినిధి):

దమ్మపేట మండల కేంద్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు నిఘా వ్యవస్థను బలోపేతం చేయడం కొరకు సీ.సీ కెమెరాల ఏర్పాటు సి.ఐ నాగరాజు, ఎస్.ఐ రాజేష్ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ను సీసీ కెమెరాల ఏర్పాటుకు పంచాయతీ నిధులు సమకూర్చాలి అని తెలియచేయగా మంగళవారం జరుగుతున్న సీసీ కెమెరా ఏర్పాట్లను స్వయంగా వచ్చి క్షేత్రస్థాయిలో పోలీస్ అధికారులు పరిశీలన చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, రాత్రి వేళల్లో కూడా స్పష్టంగా రికార్డు చేసే నైట్ విజన్ మరియు అధునాతన కెమెరాలను ఏర్పాటు చేయాలని టెక్నీషియన్ శ్రీరాముల శరత్ ని ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు సీ.సీ కెమెరాలను దొంగలు, ఆకతాయిలు ధ్వంసం చేయకుండా కాపాడుకోవాలని సూచించారు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు ముందుకు రావాలి అని, దాతలు ఎవరైనా ఉంటే తమకు తెలియచేయాలి అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, మార్గాలలో మొదలు, చివర కెమెరాల ఏర్పాటు ఉండాలి అన్నారు. వ్యాపారులకు సీసీ కెమెరాల ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. నేరగాళ్లలో భయం ఏర్పడి దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు తగ్గుతాయి అన్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన లేదా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు, నిందితులను గుర్తించడానికి రికార్డు అయిన ఫుటేజ్ లు కీలక ఆధారాలుగా ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి గ్రామస్తులు అత్తిలి శ్రీనివాసరావు, చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, గవర రాంబాబు, సున్నం శ్రీనివాసరావు, సంకు రమేష్, ముక్కు శ్రీరామమూర్తి తదితరులు ఉన్నారు.

తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఏర్పాటు

యాదాద్రి భువనగిరి, వుదయం ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలో పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి పరిరక్షణ, సమస్యల సత్వర పరిష్కారం, సమిష్టి ప్రయోజనాలు, సమర్థవంతమైన ప్రాతినిధ్యమే లక్ష్యంగా జరిగిన తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ (TGPOA) ఎన్నికలు–2026 ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించబడ్డాయి. జిల్లాలోని వివిధ హోదాలు, అన్ని విభాగాలు మరియు మూడు పోలీస్ డివిజన్లకు విస్తృత ప్రాతినిధ్యం కల్పించే విధంగా ఎన్నికలను దశలవారీగా నిర్వహించారు. PCలు, HCలకు 2026 ఆగస్టు 25న, ASI/SIలకు ఆగస్టు 27న, అలాగే CIలకు మరియు మహిళా సిబ్బందికి ఆగస్టు 29న ఎన్నికలు నిర్వహించబడి, జిల్లా నుండి మొత్తం 34 మంది సభ్యులు ఎన్నికయ్యారు. తదనంతరం, ఎన్నికైన ప్రతినిధుల నుంచి 2026 ఆగస్టు 31న జరిగిన ఎగ్జిక్యూటివ్ బాడీ ఎన్నికలలో (13) మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు, (2) కో–ఆప్షన్ మెంబర్ల తో యాదాద్రి భువనగిరి జిల్లా TGPOA కమిటీ ఏర్పాటు చేయబడింది.

ఎన్నికైన జిల్లా కమిటీ

1. అధ్యక్షులు: శ్రీ సి హెచ్ . యాదగిరి, HC–142, ఆలేరు పోలీస్ స్టేషన్
2. ఉపాధ్యక్షులు–I: శ్రీ జి. మన్మధ కుమార్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ & ఎస్.హెచ్.ఓ, చౌటుప్పల్ టౌన్ పోలీస్ స్టేషన్
3. ఉపాధ్యక్షులు–II: శ్రీ ఎం.డి తకియుద్దీన్, సబ్–ఇన్‌స్పెక్టర్ & ఎస్‌హెచ్ఓ రాజాపేట పోలీస్ స్టేషన్
4. కార్యదర్శి: శ్రీ బి. శ్రీశైలం, సబ్–ఇన్‌స్పెక్టర్ & ఎస్‌హెచ్ఓ బొమ్మలరామారం పోలీస్ స్టేషన్
5. సంయుక్త కార్యదర్శి: శ్రీ సి హెచ్ . బాలస్వామి, HC–2092, CCS భువనగిరి
6. నిర్వహణ కార్యదర్శి: శ్రీ బి. అంజన్ కుమార్, ARPC–4255, DAR హెడ్‌క్వార్టర్స్, యాదాద్రి భువనగిరి
7. కోశాధికారి: శ్రీ ఆర్. విజయ్, PC–3698, జిల్లా స్పెషల్ బ్రాంచ్, యాదాద్రి భువనగిరి

ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు

శ్రీ కె. కిరణ్ కుమార్, PC–361, పోచంపల్లి పోలీస్ స్టేషన్

శ్రీ బి. సంతోష్‌రెడ్డి, PC–3743, అడ్డగూడూరు పోలీస్ స్టేషన్

శ్రీ కె.ఎస్. నరేష్, PC–4397, భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్

శ్రీమతి సిరిపురం వేదవతి, WHC–2970, మహిళా పోలీస్ స్టేషన్, భువనగిరి

శ్రీ ఎం.డి. ఇక్బాల్, ARSI–1740, DAR హెడ్‌క్వార్టర్స్, యాదాద్రి భువనగిరి

శ్రీ చెగూరి గిరి, ARHC–2426, DAR హెడ్‌క్వార్టర్స్, యాదాద్రి భువనగిరి

కో–ఆప్షన్ సభ్యులు

శ్రీ ఎస్.కె. అయూబ్ ఖాన్, HC–227, భువనగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్

శ్రీమతి జి. అమాని, ARWPC–4638, DAR హెడ్‌క్వార్టర్స్, యాదాద్రి భువనగిరి

ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ IPS గారు నూతనంగా ఎన్నికైన TGPOA జిల్లా కమిటీ సభ్యులను అభినందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

పోలీస్ సిబ్బంది సంక్షేమం మరియు వారి ప్రయోజనాల పరిరక్షణకు నూతనంగా ఎన్నికైన సభ్యులంతా బాధ్యతాయుతంగా, పారదర్శకంగా వ్యవహరిస్తూ, సిబ్బంది సమస్యల పై దృష్టి సారించి, వారి సమస్యలను బాధ్యతతో విని, వాటిని సంబంధిత అధికారులతో చర్చించి, వాటి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని, సిబ్బంది మరియు అధికారుల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే, పోలీస్ శాఖ యొక్క గౌరవం, క్రమశిక్షణ మరియు వృత్తిపరమైన విలువలను కాపాడుతూ, సంక్షేమం–సమన్వయం–సేవ అనే స్ఫూర్తితో కమిటీ ముందుకు సాగాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. కొత్తగా ఏర్పాటైన జిల్లా కమిటీ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యలు మరియు అవసరాలను సమర్థవంతంగా ప్రతిబింబించడం, ఐక్యతను మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై దృష్టి సారించనుంది. ఈ కమిటీ ఏర్పాటు యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖలో సిబ్బంది సంక్షేమం, సమన్వయం మరియు సమగ్ర ప్రాతినిధ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుంది.

గుర్తు తెలియని కారు ఢీకొని వ్యక్తి మృతి

మునగాల, సెప్టెంబర్ 01 (వుదయం):

మునగాల గ్రామ శివారులోని జాతీయ రహదారి–65పై మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 65 ఏళ్ల వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కూసుమంచి మండలం గురువాయిగూడెం గ్రామానికి చెందిన ముక్కుల ఉప్పల్‌రెడ్డి (65), తండ్రి రాఘవరెడ్డి మంగళవారం ఉదయం సుమారు 5:20 గంటల సమయంలో మునగాల గ్రామంలోని జాతీయ రహదారి–65 యూటర్న్ వద్ద రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న గుర్తుతెలియని కారు అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఉప్పల్‌రెడ్డికి తీవ్ర రక్తగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి అక్క బొజ్జ లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మునగాల ఎస్సై ఎం. సంజీవరెడ్డి తెలిపారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని కారు కోసం పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఒకరిపై ఒకరు దాడులు

- రెండు పార్టీ వర్గీయుల మధ్య తీవ్ర ఉద్రిక్తత
- అదుపు చేసిన పోలీసులు

యాదాద్రి భువనగిరి, వుదయం ప్రతినిధి

భువనగిరిలో కాంగ్రెస్,బిజెపి ప్రధాన రాజకీయ పార్టీలు ఒకరికొకరు దాడులకు యత్నించడంతో రెండు పార్టీ వర్గీయుల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సుమారు మూడు గంటలకు పైగా హై టెన్షన్ వాతావరణం ఏర్పడింది. పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఇరు పార్టీ వర్గీయులను శాంతింప చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పైబిజెపి పార్టీ చెందిన నాయకులు దాడి చేసి సామాగ్రిని ధ్వంసం చేసిన ఆయిల్ చల్లిన విషయం పట్టణంలోని కాంగ్రెస్ వర్గాలలో దావానముల వ్యాపించడంతో కాంగ్రెస్ పార్టీ చెందిన మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకట స్వామిల ఆధ్వర్యంలో వందలాదిమంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పట్టణంలోని నల్లగొండ రోడ్డు కు ఉన్న బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం వైపు దూసుకురావడంతో ఆ క్రమంలో బిజెపి పార్టీ కార్యాలయంలో ఉన్న శ్రేణులు ఒక్కసారిగా బయటికి రావడంతో ఆగ్రహ,ఆవేశాలతో ప్రాంతం ఉత్కంఠత ఏర్పడింది. పరిస్థితి విషమించి రణరంగంగా మారిపోతున్న క్రమంలో పోలీసులు ఒకవైపు బిజెపి శ్రేణులను,

మరోవైపు కాంగ్రెస్ వర్గీయలను అదుపు చేయటంలో తలకు మించిన భారంగా మారింది.రెండు పార్టీలు పెద్ద పెట్టున నినాదాలతో మారం రోగింది. ఒక దశలో రాళ్లురుకపోవడం మరింత ఉద్రిక్తత కు దారి తీసింది.వీరిని అదుపు చేయడంలో పోలీసులకు తలకు మించిన భారంగా మారింది. హుటాహుటిన

ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, సంఘటన స్థలానికి చేరుకొని స్వయ పర్యవేక్షణలో అదనపు ఎస్పి లక్ష్మీనారాయణ, భువనగిరి,యాదగిరిగుట్ట డిఎస్పి లో రవీందర్, శ్రీనివాస్ నాయుడు ఇన్స్పెక్టర్ రమేష్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలతో రెండు వర్గాలను అదుపు చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేస్తూ నల్లగొండ భవనగిరి రహదారిపై బైఠాయించారు. పోలీసులు

బిజెపి నాయకులతో సంప్రదింపులు చేసి దాడికి పాల్పడిన వారిని అదుపులో తీసుకున్నారు. సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిజెపి పార్టీ ఎదుగుదలను చూసి దాడులకు పాల్పడుతున్నారు. తిప్పి కొడతాం అని సందర్భంగా హెచ్చరించారు.

పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నల్గొండ కలెక్టరేట్ వద్ద నిరసన

- టీజీ ఈ జేఏసీ నల్లగొండ జిల్లా చైర్మన్ నాగిళ్ల మురళి
- టీజీ ఈ జేఏసీ నల్లగొండ జిల్లా కన్వీనర్ బి యాదగిరి

నల్గొండ జిల్లా

వుదయం వార్త ప్రతినిధి సెప్టెంబర్ 01

నల్గొండ పట్టణ కేంద్రంలో కలెక్టరేట్ భవనం ముందు ధర్నా చేపట్టిన టీజీ ఈ జేఏసీ ఉద్యోగులు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (OPS)ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ TGEJAC ఆధ్వర్యంలో ఈరోజు "పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నల్గొండ జిల్లా కలెక్టరేట్ వద్ద మధ్యాహ్నం లంచ్ అవర్ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, పెద్ద సంఖ్యలో పాల్గొని "సీపీఎస్ రద్దు ఓపీఎస్ అమలు" చేయాలని నినదించారు. ఈ సందర్భంగా TGEJAC నల్గొండ జిల్లా చైర్మన్ నాగిళ్ల మురళి మాట్లాడుతూ, సీపీఎస్ విధానం ఉద్యోగుల భవిష్యత్ పెన్షన్ భద్రతకు ఇబ్బందికరంగా ఉందని, ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించే పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ సాధించే వరకు ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. TGEJAC నల్గొండ జిల్లా కన్వీనర్ బి. యాదగిరి మాట్లాడుతూ, ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ హక్కు సాధించే వరకు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల పదవీ విరమణ అనంతర జీవితానికి భరోసా కల్పించే పెన్షన్ విధానం ప్రతి ఉద్యోగి హక్కు అని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టప్రా రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, TNGOs సెక్రటరీ జే. శేఖరెడ్డి, కృష్ణమూర్తి, సైదులు, కె. రాంబాబు, యాకుబ్ నాయక్,వెంకట్ రామ్ రెడ్డి,వాసుదేవ రావు, శ్రీ చేపూరి నర్సింహా చారి, డిఐ. రాజు, ఆకనూరి లక్ష్మయ్య, టి సైదులు, కె. మనోజ్ ప్రదీప్, రణదేవే భాస్కర్, కాశిం, అజీముద్దీన్, ధారావత్ సైదులు, గోవర్ధన్ రెడ్డి బైర బోయిన భిక్షం, అనుగుల భిక్షమయ్యా , ఉదయ్ , సత్యనారాయణ,మహమూద్, రవి నాయక్ సునీత, విజయశాంతి శంకర్‌రెడ్డి సుమన్ తదితర TGEJAC నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలపై బీఆర్ఎస్ పోరుబాట

- సెప్టెంబర్ 2న కోదాడలో నియోజకవర్గ స్థాయి ధర్నా
- పార్టీ శ్రేణులు భారీగా

తరలిరావాలి: భూపాల్‌రెడ్డి

అనంతగిరి సెప్టెంబర్ 01 వుదయం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న కోదాడలో నియోజకవర్గ స్థాయి ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు నల్లా భూపాల్‌రెడ్డి తెలిపారు. అనంతగిరి మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు హామీల అమలుకు ఒత్తిడి తెచ్చేందుకు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎండీ అఫ్జల్, సీనియర్ నాయకులు పందిరి వీరయ్య, శాంతి నగర్ గ్రామశాఖ అధ్యక్షుడు అక్బర్, కొత్తపల్లి ఏసు, పల్లపు నరసింహారావు పాల్గొన్నారు.

గీత కార్మికులు కాటమయ్య రక్షణ కిట్లు వాడాలి

బీసీ కార్పొరేషన్ అధికారి రాంబాబు

చిలుకూరు సెప్టెంబర్ 01:(వుదయం)

మండలంలోని బేతవోలు గ్రామంలో మంగళవారం కాటమయ్య రక్షణ కిట్ల వినియోగంపై కార్మికులకు బిసి కార్పొరేషన్ అధికారి రాంబాబు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గీత కార్మికులు ప్రభుత్వం అందజేస్తున్న కాటమయ్య రక్షణ కిట్లను తప్పనిసరిగా వినియోగించుకోవాలి, కిట్లు ధరించిన తర్వాతే చెట్లు ఎక్కాలని సూచించారు, అర్హులైన గీత కార్మికులందరికీ రక్షణ కిట్లు అందజేస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ వట్టికూటి నాగయ్య,ట్రైనర్స్ అంజిబాబు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బత్తిని నాగేశ్వరరావు, అమర గాని గురవయ్య, వట్టికూటి లక్ష్మయ్య, మైసయ్య, రాములు, వీరయ్య, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

బియ్యం పంపిణీ గడువు సెప్టెంబర్ 5 వరకు పొడగింపు

జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి

యాదాద్రి భువనగిరి, వుదయం ప్రతినిధి

ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయాల్సిన మూడు నెలల పీడీఎస్ బియ్యం పంపిణీ గడువును సెప్టెంబర్ 5, 2026 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఇప్పటివరకు తమకు కేటాయించిన పీడీఎస్ బియ్యాన్ని తీసుకోని అర్హులైన రేషన్ కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సెప్టెంబర్ 5వ తేదీలోపు సంబంధిత చౌక ధరల దుకాణం (ఫెయిర్ ప్రైస్ షాప్) ద్వారా తమకు కేటాయించిన బియ్యాన్ని పొందాలని సూచించారు. రేషన్ కార్డుదారులు ఈ విషయాన్ని గమనించి, ప్రభుత్వం కల్పించిన పొడిగింపు గడువులోగా తమకు కేటాయించిన బియ్యాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు కోరారు. గడువు ముగిసిన అనంతరం పంపిణీకి అవకాశం ఉండకపోవచ్చని, అర్హులైన ప్రతి కార్డుదారుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

సెప్టెంబర్ 1 - పెన్షన్ విద్రోహ దినం

అనంతగిరి, సెప్టెంబర్ 01 వుదయం

సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1ను సీపీఎస్ విద్రోహ దినంగా పాటించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నిర్ణయించింది.ఇందులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానం ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని, వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కమలాకర్,డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ రావు,కోదాడ డివిజన్ ప్రధాన కార్యదర్శి పోలంపల్లి వెంకటనగేష్,డివిజన్ ఉపాధ్యక్షుడు విక్రమ్, మీరా, మాధ వీ, ల క్ష్మారెడ్డి నరేష్,శ్రీనివాస్,నరేష్, తదితర జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల ప్రజాపాలన సంబరాలు

అనంతగిరి సెప్టెంబర్ 1 వుదయం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సెప్టెంబర్ 1వ తేదీ నాటికి 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల పరిధిలోని వాయిల సింగవరం లో గ్రామ పంచాయితీ కార్యాలయం దగ్గర కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల ప్రజా పాలన సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యకులు ముసుకు శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి కాకర్ల సౌమ్య గ్రామశాఖ అధ్యక్షుడు కంటువేణు నాయకులు కొల్లు సుబ్బారావు గద్దె రామారావు చుండూరు మురళి దాములూరి మురళి కంటు చిన నాగేశ్వరరావు గుండ్లపల్లి వెంకన్న ,గూడపురి వెంకటేశ్వర్లు మేళ్ళచెర్వు చిన బిక్షం బుర్రా నాగమల్లేశ్వరరావు మాద శ్రీను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలపై బిఆర్ఎస్ పోరుబాట

చిలుకూరు సెప్టెంబర్ 01:(వుదయం)

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు, ఈ కార్యక్రమం భాగంగా మండల పార్టీ అధ్యక్షుడు అక్కినపల్లి జానకిరామ చారి, మాట్లాడుతూ, ఆరు గ్యారెంటీలు, 100 రోజుల్లో హామీల అమలు చేస్తామని చెప్పి 1000 రోజులు గడిచిన నెరవేర్చలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు, సెప్టెంబర్ 2 నుంచి 8వ తారీకు వరకు గ్రామాల్లో ఇంటింటి పోరుబాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో, మాజీ జెడ్పిటిసి బట్టు శివాజీ, వార్డు సభ్యులు అంబాల వెంకటి,షేక్ షాకీర్, సిద్దెల పిచ్చయ్య, మైనార్టీ నాయకులు షేక్ పాషా, శ్రీను లింగరాజు, కోటి, రాజు,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ పార్టీ ఏడు రోజుల నిరసన

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నల్గొండ జిల్లా

వుదయం వార్త ప్రతినిధి సెప్టెంబర్ 01

నల్గొండ పట్టణ కేంద్రంలో జిల్లా BRS పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, వెయ్యి రోజుల కాంగ్రెస్ విఫల పాలనపై బిఆర్ఎస్ పార్టీ, ఇచ్చిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలనీ నాయకులను, కార్యకర్తలను ప్రజలను.. కోరుతూ సెప్టెంబర్ రెండవ తేదీ. గడియారం సెంటర్లో మానవహారం 420 ఫీట్ల ప్లెక్సీ ప్రదర్శన బాకీకార్డుల పంపకం నిర్వహించబడునని.. మూడవ తేదీన మండల కేంద్రాల్లో రైతు సదస్సు న

డ్రైనేజీ వ్యవస్థ రూపు రేఖలు మారుస్తాం

సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హసన్ పర్తి, సెప్టెంబర్01 (వుదయం ప్రతినిధి):

వర్ధన్నపేట నియోజకవర్గంలోని గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 1, 65, 66వ డివిజన్లలో 3కోట్ల 75 లక్షల విలువ గల సిసిరోడ్లు, డ్రైనేజీ పనులకు మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు 20 నుంచి 25 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న రోడ్ల సమస్య, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ఈ అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. దశలవారీగా అన్ని డివిజన్ లలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చేపడతమన్నారు. అసత్య ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్తారన్నారు. గత రెండు సార్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయని దద్దమ్మలు అసత్య ప్రచారాలతో కాలం వెల్లబుచుతున్నారనిమండి పడ్డారు. ఎక్కడ సమస్యలు ఉన్న డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ కి సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ అధ్యక్షులు చిర్ర రాము, 65వ డివిజన్ అధ్యక్షులు సునీల్, 66వ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, హసన్పర్తి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట రెడ్డి, హసన్ పర్తి మండల అధ్యక్షులు అశోక్, మండల మహిళ ఉపాధ్యక్షురాలు స్వాతి, పార్టీ కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పరకాల, సెప్టెంబర్ 1 (వుదయం ప్రతినిధి):

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, డివిజన్ల పరిధిలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలుచోట్ల వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పలు ప్రాంతాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే మరింత ఉత్సాహంతో ప్రజా సేవలో ముందుకు సాగాలని, పరకాల నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆకాంక్షించారు.

ధర్నా కార్యక్రమం విజయవంతం చేయండి

వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి

వర్ధన్నపేట , సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి):

వర్ధన్నపేట మండల కేంద్రములో వివేకానంద విగ్రహం నుండి అంబెడ్కర్ విగ్రహం నుండి ప్రభుత్వ హాస్పిటల్ వరకు అక్కడ నుండి తిరిగి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ,ధర్నా కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కలకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు,వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల కేంద్రంలో రేపు అనగా తేదీ 2.9.2026 రోజున ఉదయం 9.00గం,,లకు మండల కేంద్రంలో ర్యాలీ, బాకీ కార్డుల పంపిణీ, మరియు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షులు తూల్ల.కుమారస్వామి తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో 6 గ్యార ంటీలు, 4 2 0 హామీలు ఇచ్చి 100 రోజులలో నెరవేస్తామని చెప్పి 1000 రోజులైనా నెరవేర్చక పోవడంతో ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ హాజరవుతున్నారు.

కావున మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ ముఖ్య కార్యకర్తలు,యువజన నాయకులు,మహిళలు, రైతులు భారీ సంఖ్యలో తరలిరావాలని మండల పార్టీ అధ్యక్షులు తూల్ల.కుమారస్వామి తెలిపారు.

కంట్రీ బ్యూటరీ పెన్షన్ స్కీమును రద్దు చేయాలి

ఖానాపురం, సెప్టెంబర్ 1 (వుదయం ప్రతినిధి):

ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్న కంట్రీ బ్యూటరీ పెన్షన్ స్కీమును రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ భాగస్వామ్య పక్ష సంఘాల ఉపాధ్యాయ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలోని ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 నుండి అమల్లోకి వచ్చిన సిపిఎస్ విధానం ఉద్యోగుల భవిష్యత్తుకు తీవ్ర అన్యాయం చేస్తుందని తెలుపుతూ, ఈ విధానంతో ఉద్యోగి రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక భద్రత లేకుండా చేస్తుందని వారు ఆవేదన వ్యక్త చేశారు. పెన్షన్ ప్రభుత్వాలు వేసే బిక్ష కాదని పెన్షన్ ఉద్యోగుల హక్కు అని పేర్కొంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి గ్యారెంటీ పెన్షన్ తో కూడిన పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ఉపాధ్యాయులు కుమారస్వామి, విజయ, రామ్మోహన్ రావు, సంతోష్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల హామీలను వెంటనే అమలు చేయాలి

భాషబోయిన రవీందర్

హసన్ పర్తి సెప్టెంబర్01 (వుదయం ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఆశయాల సాధన కొరకై రాష్ట్రంలోని ఉద్యమకారులందరూ రాష్ట్ర నలుమూలల నుండి వివిధ రకాలుగా పోరాటం చేసి వారి యొక్క సమస్యల గురించి రాష్ట్ర ప్రభుత్వం పైన గత పది సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని, అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తెలంగాణ ఉద్యమకారుల సమస్యల గురించి ఆలోచించి ఒక నిర్ణయం తీసుకొని వారికి కావలసిన సదుపాయాలను కల్పిస్తానని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ప్రకటించిన విధంగా 25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం సంబంధించిన భూమి, బస్సు సౌకర్యం కార్పొరేట్ స్థాయిలో ఉద్యమకారుల కుటుంబ పిల్లలకు ఉన్నత విద్యలో అవకాశం కల్పించి వారి యొక్క సౌకర్యాలు మెరుగు పరచాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సహాయ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు భాష పోయిన బోయిన రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్ర సురేందర్, ధర్మసాగర్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకట స్వామి గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కావేటి రవీందర్, ధర్మసాగర్ మండల ప్రధాన కార్యదర్శి నక్క సుమన్, ఆరెల్లి యాదగిరి, తుమ్మనపెల్లి వీరన్న, మట్టి కుమారస్వామి పాల్గొన్నారు.

ఓటు బ్యాంకు రాజకీయాలతోనే విమోచన దినోత్సవాన్ని విస్మరిస్తున్నారు

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు విమర్శలు

పరకాల, సెప్టెంబర్ 1 (వుదయం ప్రతినిధి):

ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగానే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా విస్మరిస్తున్నాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం పరకాలలోని బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ధర్మారావు మాట్లాడారు. సెప్టెంబర్ 2న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు కాజీపేట నుంచి ర్యాలీగా పరకాలకు చేరుకుని తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించనున్నారని తెలిపారు. ఈ ర్యాలీకి అమరవీరుల కుటుంబ సభ్యులు, ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయాలని సాగిన పోరాటంలో పరకాల ప్రాంతానికి చెందిన పలువురు ప్రాణత్యాగం చేశారని ధర్మారావు గుర్తుచేశారు. 1947 సెప్టెంబర్ 2న పరకాలలో జాతీయ జెండా ఎగురవేసేందుకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలిరాగా, రజాకార్లు జరిపిన కాల్పులు, లాఠీచార్జిలో పలువురు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. అనంతరం 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం రజాకార్ల పాలన నుంచి విముక్తి పొందిందన్నారు. డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రావు పద్మ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఆర్‌పీ జయంత్‌లాల్, దేవునూరి మేఘనాథ్, పరకాల

కౌన్సిలర్ కుక్కల విజయ్‌కుమార్, బెజ్జంకి పూర్ణచారి, కచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పున్నం వేణు, దంచనాల కిరణ్, జిల్లా నాయకులు దగ్గు విజేందర్‌రావు, మార్తా రాజభద్రయ్య, కోలనుపాక భద్రయ్య, బాసాని సాంబరాజు, ఓబీసీ అధ్యక్షుడు పైండ్ల రంజిత్, మెంతుల సురేష్, చెందు తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

పర్వతగిరి , సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి):

స్థానిక ఉన్నత పాఠశాల కొంకపాక యందు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి అల్లందాసు బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఏకరీతి దుస్తుల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రాజెక్టు అధికారి దాసు విద్యార్థిని విద్యార్థులకు దుస్తులు అందజేసి ప్రభుత్వం కలుగ చేసే సౌకర్యాలను వినియోగించుకుంటూ తల్లి దండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు గర్వ పడేలా చదువులలో రాణించాలని మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయబారపు రమాదేవి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రతీ రోజు పాఠశాలకు ఏక రూప దుస్తులలో హాజరు అయ్యి క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు.ఏ.పి.ఎం. రాజీర్, సీసీ ఎస్ కొమురయ్య, సుధాకర్, దేవేంద్ర, పంచాయతీ కార్యదర్శి సదానందం,వివో లీడర్స్ ఫరీదా భేగం ,జ్యోతి, సంతోష మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏనుగల్లు జడ్పీ ఎచ్ ఎస్ పాఠశాల విద్యార్థులకు ఉచిత దుస్తులు పంపిణి

గ్రామ సర్పంచ్ తొలి పద్మ – కుమార్

ఏనుగల్లు జడ్పీ ఎచ్ ఎస్ పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ తొర్రి పద్మ – కుమార్ ప్రధానోపాధ్యాయులు గాయపు లింగారెడ్డి ఉచిత దుస్తులు పంపిణి చేసారు.

ఈ సందర్భంగా సర్పంచ్ తొర్రి మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభిరుద్ధి, పాఠశాల పట్ల ఆసక్తిని ఏం పెంపొందించుటకు ప్రోత్సహించినారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పి ఆర్ టి యు టి ఎస్ మహా ధర్నాకు తరలివెళ్లిన పర్వతగిరి మండల ఉపాధ్యాయులు

పర్వతగిరి , సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి):

పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సిపిఎస్ రద్దు, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు ఓపిఎస్ వర్తింపజేయాల్సిందిగా పిఆర్సి ని వెంటనే అమలు పరచాలని పెండింగ్లో ఉన్న 6 డిఏలు వెంటనే మంజూరు చేయాలని హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న మహాధర్నాకు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్యా రాములు మరియు మేడిది నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పర్వతగిరి మండలం నుండి భారీగా తరలి వెళ్లారు. ఈ ధర్నా కార్యక్రమానికి మండల నుండి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొనుగోటి అశోక్ రావు , ఎన్ వి ఆర్ రాజుగారు,దీకొండ నరసింహారావు గ బిల్లిపెల్లి లక్ష్మారెడ్డి , జిల్లా బాధ్యులు భూక్య మల్సూర్య , మధుసూదన్, మండల బాధ్యులు సాంబారి అనిల్ కుమార్, దామోదర్ రెడ్డి, రాజు , నవీన్ కుమార్ , సీనియర్ ఉపాధ్యాయులు సోమేశ్వర్, ఉపాధ్యాయిని పాల్గొన్నారు.

సెప్టెంబర్ 2న కాంగ్రెస్ వైఫల్యాల పై సమరభేరి

బండి రజినీ కుమార్

హసన్ పర్తి సెప్టెంబర్01 (వుదయం ప్రతినిధి):

సెప్టెంబర్ 2న కాంగ్రెస్ వైఫల్యాల పై సమర బేరి మోగిస్తామని హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండి రజని కుమార్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మంగళవారం మండల అధ్యక్షుడు బండి రజని కుమార్ మండల ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి బాలాజీ గార్డెన్స్ లో విలేకరుల సమావేశం

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., కార్యాచరణను వెల్లడించారు. సెప్టెంబర్ 2న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల పై 'చార్జ్‌షీట్' విడుదల, నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ధర్నాలు చేపడతామని, సెప్టెంబర్ 3న రైతాంగ సమస్యల పై నియోజకవర్గ వ్యాప్తంగా 'రైతు సదస్సులు' ఏర్పాటు చేయడం అదేవిధంగా సెప్టెంబర్ 5న నిరుద్యోగ, యువత సమస్యల పై యూత్ ర్యాలీలు చేపట్టడం, సెప్టెంబర్ 6న కార్మిక సమస్యల పై సింగరేణి మైన్స్ అంతాల్లో నిరసన ప్రదర్శనలు చేస్తామని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేసేందుకు 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పేరుతో ప్రత్యేక కర పత్రాలను రూపొందించామని, వీటిని నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ పంపిణీ చేస్తామని తెలిపారు.

రైతు, యువత, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి, మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రైతులకు యూరియా కొరత వేధిస్తోందని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అందడం లేదని మండిపడ్డారు. అలాగే వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఇస్తామన్న రూ.4,000 పింఛన్ హామీ ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం చేతగాక, ప్రభుత్వం ప్రతిపక్ష నేతల పై కక్ష సాధింపు ధోరణితో అక్రమంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీ పై ప్రజలకు సమాధానం చెప్పే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజా పోరాటం ఆగేది లేదని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పర్వతగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా బోట్ల కుమార్ మాదిగ

పర్వతగిరి, సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి):

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పర్వతగిరి మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి సమావేశంలో నూతన మండల కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ పర్వతగిరి మండల అధ్యక్షుడిగా బోట్ల కుమార్ మాదిగను, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడిగా గద్దల సంపత్ మాదిగను ఎంపిక చేశారు. ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధిగా మాసాని రమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా చిన్నపాక శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా మంకాల రవి మాదిగ ఎంపికయ్యారు.

ఎం ఎస్ పి అధికార ప్రతినిధిగా కందికట్ల దయాకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా వంగూరి రవి మాదిగ, చిన్నపెల్లి వెంకన్న మాదిగ , ఉపాధ్యక్షులుగా కందికట్ల బాబు మాదిగ , నక్క రాజు మాదిగలను ఎంపిక చేశారు. ఈ సమావేశానికి ఎంఎస్పి జాతీయ నాయకులు, వరంగల్ జిల్లా ఇన్‌చార్జి వంగూరి ఆనంద్ రావు మాదిగ ముఖ్య అతిథిగా, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. మండల ఇన్‌చార్జి ఐత రాజు మాదిగ అధ్యక్షత వహించారు.

సమీక్ష సమావేశానికి హాజరైన మహబుబ్ సింగ్ రాథోడ్

చెన్నారావుపేట సెప్టెంబర్ 1 (వుదయం ప్రతినిధి)

పంచాయితీల సంబంధిత అధికారుల ఆహ్వానం మేరకు ఈ రోజు హైదరాబాద్ లోని పంచాయతీ రాజ్ కమీషనర్ కర్యాలయంలో కమీషనర్ దివ్య దేవ రాజన్ ఉమ్మడి 9 గ్రామీణ జిల్లాల నుండి ఒక సర్పంచ్ చొప్పున ఆహ్వానించి సుదీర్ఘ చర్చ జరిపారు. పంచాయతీ లలో కొనసాగుతున్న అభివృద్ధి, ఎదురయ్యే సమస్యలు ఉపసర్పంచ్, పాలకవర్గం మరియు సిబ్బందీల పనితీరును గురించి ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు అదే విధంగా మండల, జిల్లా అధికారుల సహాయ సహకారాలను అడగటం జరిగింది ముక్యంగా సర్పంచ్ లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమీషనర్ గారికి విన్నవించడంతో సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ లు డిప్యూటీ కమీషనర్ లు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమానికి భారీగా బిఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలి

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి

ఖానాపురం, సెప్టెంబర్ 1 (వుదయం ప్రతినిధి):

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలమయ్యారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు నేడు ఉదయం 10 గంటలకు నర్సంపేట డివిజన్లోని అమరవీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేసిన విధానాలను ఎండగడుతూ, పార్టీ ఆదేశాల మేరకు నేడు నిర్వహించే నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సైడ్ కాలువ సమస్యను వెంటనే పరిష్కరించాలి

బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యుల డిమాండ్

పర్వతగిరి సెప్టెంబర్ 0 1(వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండల కేంద్రంలో గత కొద్ది నెలలుగా సైడ్ కాలువల్లో నీరు నిలిచిపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపించడంతో పాటు దోమల బెడద కూడా అధికంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు మంగళవారం సంబంధిత ప్రాంతాన్ని సందర్శించి సమస్యను పరిశీలించారు. వెంటనే సైడ్ కాలువలను శుభ్రం చేసి, నిల్వ ఉన్న నీటిని తొలగించి గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పర్వతగిరి గ్రామ సర్పంచ్ , గ్రామ కార్యదర్శి లకు విజ్ఞప్తి చేస్తున్నామని వారు తెలిపారు.

ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి గ్రామ వార్డు సభ్యులు కొప్పు రాజు, తుంగ రాజు, చిన్నపెల్లి విజయ, బొట్ల వెంకన్న, ఇస్లావత్ హరీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల భద్రతపై షీ టీం భరోసా అవగాహన సదస్సు

భూపాలపల్లి: సెప్టెంబర్ 01(వుదయం విలేకరి)

జిల్లా లోని గోరుకొత్తపల్లి మండలం జగ్గయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం షీ టీం భరోసా సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీం ఎస్సై స్వప్న కుమారి మాట్లాడుతూ గుడ్ టచ్–బ్యాడ్ టచ్, స్ట్రీట్ హరాస్మెంట్, మహిళలు మరియు బాలికల భద్రత, సోషల్ మీడియా వినియోగం, సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా భద్రతా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

సైబర్ నేరాలకు గురైతే ఆలస్యం చేయకుండా టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు, విద్యార్థినులపై ఎవరైనా అనుచితంగా లేదా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీంకు సమాచారం అందించాలని, షీ టీం మొబైల్ నంబర్ 8712658162కు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.విద్యార్థినులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ

మహాదేవపూర్: సెప్టెంబర్ 01(వుదయం ప్రతినిధి)

మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే అందించ

మహిళల ఆర్థిక స్వావలంబనే మా లక్ష్యం

డా. కొత్తపల్లి శ్రీనివాస్, అనిత

అసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో కొత్తపల్లి వెంకట లక్ష్మి – చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణను పూర్తి చేసుకున్న మహిళలకు సొసైటీ వ్యవస్థాపకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్ మరియు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ డా. కొత్తపల్లి అనిత సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది, స్వయం ఉపాధి సాధించాలనే లక్ష్యంతోనే ఈ శిక్షణ అందించామని తెలిపారు. అంతేకాకుండా రేపటి నుండి 2వ విడత ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభమవుతుందని, స్థానిక మహిళలు, యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్ సవిత, అల్లి కల్పన, కవిత మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు

కాంగ్రెస్ 420 హామీలపై బీఆర్ఎస్ పోరుబాట

- **సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు నిరసన కార్యక్రమాలు**
- **మాజీ సీడీసీ చైర్మన్ పట్లోళ్ల దుర్గారెడ్డి**

నిజాంసాగర్ సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి) :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సీడీసీ చైర్మన్ పట్లోళ్ల దుర్గారెడ్డి ఆరోపించారు. మంగళవారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలో 420 హామీల అమలుపై ధర్నాలు, రైతు సదస్సులు, వంటావార్పు, ర్యాలీలు, గ్రామస్థాయి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించడంతో పాటు చివరి రోజు విలేకరుల సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దుర్గారెడ్డి కోరారు. ఈ సమావేశంలో అచ్చంపేట సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మనోహర్, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దాడులు చేసిన వారిని వదిలి.. బాధితుల అరెస్టులా?

- **నిష్పక్షపాత దర్యాప్తుతో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
- **ఎమ్మెల్యే, బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్**

ఆదిలాబాద్, సెప్టెంబర్ 1 (వుదయం ప్రతినిధి):

దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి.. బాధితులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఎమ్మెల్యే, బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ అన్నారు. రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ ప్రత్యర్థుల కార్యాలయాలు, ఇళ్లపై దాడులు చేయడం, ఆస్తులను ధ్వంసం చేయడం, వ్యక్తులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యంలో ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయం, నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయం, జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై జరిగిన దాడులను పాయల్ శంకర్ తీవ్రంగా ఖండించారు. వర్షిత్ రెడ్డి నివాసంపై దాడి చేసి టీవీ, ఫ్రిజ్ తదితర వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు ఆయన తల్లిపై దాడి చేసి గాయపరిచినట్లు వచ్చిన ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సంత్ రవిదాస్ జీ చిత్రాన్ని అవమానించిన ఘటనపైనా సమగ్ర దర్యాప్తు చేపట్టి, నేరం నిర్ధారణ అయితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టంతో పాటు వర్తించే ఇతర చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానమేనని, రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పాయల్ శంకర్ అన్నారు. దాడులకు పాల్పడిన ప్రతి ఒక్కరినీ గుర్తించి చర్యలు తీసుకోవడంతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలకు తగిన భద్రత కల్పించాలని కోరారు.

ఆర్మూర్‌లోనూ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సేవలు

ఆర్మూర్, సెప్టెంబర్ 1,(వుదయం ప్రతినిధి):

కీళ్ల సమస్యలు, మోకాళ్లు, తుంటి నొప్పులతో బాధపడుతున్న వారికి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్‌లో సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్, రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ లోకేష్‌కుమార్ గుప్తా ఆధ్వర్యంలో రోబోటిక్–అసిస్టెడ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ చికిత్సలు అందిస్తున్నారు. ఆర్థోపెడిక్స్‌లో 14 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఆయన ఇప్పటివరకు 5,000కుపైగా జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు, 1,000కుపైగా రోబోటిక్–అసిస్టెడ్ సర్జరీలు చేసినట్లు తెలిపారు. రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌తో పాటు కాంప్లెక్స్ ట్రామా, కీహోల్ సర్జరీ, లిగమెంట్ గాయాల చికిత్సలో ప్రత్యేక నైపుణ్యం ఉన్నట్లు పేర్కొన్నారు. రోబోటిక్ సాంకేతికతతో రోగి శరీర నిర్మాణానికి అనుగుణంగా శస్త్రచికిత్సను ఖచ్చితంగా ప్రణాళిక చేసుకుని ఇంప్లాంట్‌ను సరైన స్థానంలో అమర్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇందుకోసం సింగపూర్‌లో రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో ఫెలోషిప్ పూర్తి చేసినట్లు తెలిపారు.

టెక్నాలజీతో పాటు వైద్యుడి అనుభవం, రోగిని క్షుణ్ణంగా పరీక్షించడం, సరైన చికిత్సా విధానాన్ని ఎంపిక చేయడం కూడా చికిత్స విజయవంతానికి కీలకమని డాక్టర్ లోకేష్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు. హైదరాబాద్‌కు వెళ్లలేని కీళ్ల సమస్యల బాధితులకు ప్రయోజనం కలిగించేలా డాక్టర్ లోకేష్‌కుమార్ గుప్తా ప్రతి నెల మొదటి మంగళవారం ఆర్మూర్‌లోని లక్ష్మీనారాయణ ఫిజియోథెరపీ క్లినిక్‌ను సందర్శించనున్నారు. కీళ్ల సమస్యలు, తీవ్రమైన గాయాలు, లిగమెంట్ సమస్యలు, జాయింట్ రీప్లేస్‌మెంట్ అవసరమైన వారికి నిపుణుల సలహాలు అందించనున్నారు. యశోద గ్రూప్ హైదరాబాద్‌లో సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్‌పేట్, హైటెక్‌సిటీ ప్రాంతాల్లో నాలుగు ఆసుపత్రులను నిర్వహిస్తోంది. మొత్తం 4,000 పడకల సామర్థ్యంతో వివిధ వైద్య విభాగాల్లో ఆధునిక చికిత్సలు అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

శ్రీరామ కార్యంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

- **జై హనుమాన్ సేవా ట్రస్ట్‌కు లక్ష రూపాయిల గోవు విరాళం**
- **రిటైర్డ్ ఆర్మీ జవాన్ కొడిదల కోటేశ్వరరావు ఉదారత**

కల్లూరు,సెప్టెంబర్ 1 (వుదయం ప్రతినిధి)

జై హనుమాన్ సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న గోశాలకు రిటైర్డ్ ఆర్మీ జవాన్ కొడిదల కోటేశ్వరరావు రూ. 1 లక్ష విలువ గల గోవును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గోశాల నిర్వహణ తీరును స్వయంగా తెలుసుకునేందుకు తాము రెండు మూడు సార్లు వచ్చి పరిశీలించామని, గోశాలను నడపడం ఎంతో కష్టమైన బాధ్యత అని గ్రహించామన్నారు. ఈ క్రమంలోనే తాము కూడా గోశాలకు ఒక గోవును సమర్పిస్తామని హనుమంతుడికి మొక్కుకున్నామని తెలిపారు. స్వామివారి దయతో మొక్కుకున్న మూడు నెలల లోపే తమ అక్క కుమారుడికి అమెరికాలో ఉద్యోగం, వీసా లభించాయని, ఆ ఆనందంతోనే ఈ విరాళాన్ని అందజేశామని వెల్లడించారు. సాక్షాత్తు రామకార్యంలో మాట సాయం చేసిన పక్షికి రెక్కలు వచ్చినట్లుగా, హనుమంతుని సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ తమవంతు సహాయం అందించి స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అలాగే ట్రస్ట్ చైర్మన్ భూలక్షి నరేష్ అహర్నిశలు శ్రమిస్తూ, ఈ సంస్థను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు.

18 వ వార్డ్ లో సర్ -2 నోటీసుల పంపిణీ..

మంచిర్యాల/ రామకృష్ణాపూర్/ సెప్టెంబర్ 01(వుదయం ప్రతినిధి)

తెలంగాణ సర్–2 ప్రక్రియలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్ 18లో గల బూత్ నంబర్ 59 లో ఓటర్లకు నోటీసుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎమ్మార్వో సతీష్‌కుమార్, స్థానిక కౌన్సిలర్ పల్లె శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు పల్లె రాజు లు పాల్గొన్నారు.2002 ఓటర్ల జాబితా ప్రకారం తల్లిదండ్రుల పేర్లు, వయస్సు, ఇంటిపేరు తదితర వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు ఎన్నికల సంఘం తరపున నోటీసులు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నోటీసులో సూచించిన విధంగా సంబంధిత ఓటరు, వారి తల్లిదండ్రులకు సంబంధించిన ఆధార పత్రాలను జతచేసి నిర్ణీత గడువులోగా బీఎల్ఓలకు అందజేయాలని ఎమ్మార్వో సతీష్‌కుమార్ సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరుకు నోటీసులు అందేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ఆధార పత్రాలను సమర్పించి సర్–2 ప్రక్రియకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, బి ఎల్ ఎ అంతడుపుల నాగరాజు, రాజన్న, ఇబ్రహీం, మహిళా నాయకురాళ్లు పుష్ప, రాజేశ్వరి తదితరులు, ఓటర్లు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ కో కన్వీనర్ గా ప్రీతి జైన్

కామారెడ్డి, సెప్టెంబర్ 1 (వుదయం ప్రతినిధి):-

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆదేశాల మేరకు బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ కన్వీనర్ రాజమౌళి గౌడ్ సాంస్కృతిక విభాగం (కల్చరల్ సెల్) రాష్ట్ర కమిటీని ప్రకటించడం జరిగింది. ఇందులో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన 44 వ వార్డు కౌన్సిలర్ ప్రీతి జైన్ రాష్ట్ర కో కన్వీనర్ గా నియమితులు కావడం జరిగింది. ఈ సందర్భంగా ప్రీతి జైన్ మాట్లాడుతూ, తనను రాష్ట్ర కో కన్వీనర్ గా నియమించడానికి తన పై నమ్మకం ఉంచిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులుకి ధన్యవాదాలు తెలియజేస్తూ, బీజేపీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు నేటి తరానికి అర్థం అయ్యేలా వివరించడంలో పార్టీ పెద్దలతో కలిసి పని చేస్తానని అన్నారు.

సర్ నోటీసుల జారీలో అలసత్వం

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 01 (వుదయం న్యూస్):

మున్సిపాలిటీలో సర్ నోటీసుల జారీలో అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. అనామలిస్, నాన్ మ్యాపింగ్, రిపీటెడ్ ఓటర్లకు బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) నేరుగా ఇళ్లకు వెళ్లి నోటీసులు జారీ చేయాల్సిన ప్రక్రియ నత్తనడకగా సాగుతున్నది.నోటీసుల జారీలో భాగంగా ఓటరు అందుబాటులో లేకపోతే కుటుంబ సభ్యుల సంతకంతో నోటీసులు అందజేయాలి.కానీ ఇక్కడ బీఎల్ఓలు కనీసం నోటీసులు ఇస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. అంతేకాకుండా ఈ నోటీసులో హియరింగ్ తేదీ, వేదికను స్పష్టంగా సూచించాలి. నోటీసు ఎందుకు జారీ చేశారు? ఎప్పుడు, ఏయే ఆధారాలతో హియరింగ్‌కు హాజరుకావాలనే పూర్తి వివరాలను ఓటర్లకు వివరించాలి. కానీ నోటీసులు జారీ చేసిన అంశంలో ఓటర్లను అయోమయానికి గురి చేస్తున్న పరిస్థితులు కనబడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్ నోటీసులు త్వరగా జారీ అయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సర్ నోటీసులపై విచారణ

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

బెజ్జూరు మండలంలోని పాపన్నపేట గ్రామపంచాయతీలో మంగళవారం సర్ నోటీసులపై విచారణ చేపట్టినట్లు తహసిల్దార్ రామ్మోహన్ తెలిపారు. గతంలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ సమయంలో తయారుచేసిన ఓటర్ల జాబితాలో 2002 ఓటర్ జాబితాలోని వివరాలు భర్తీ చేయనందున ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ విషయమై నోటీసులు వచ్చిన వారితో సమావేశమై విచారణ చేపట్టి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు అంగన్వాడి టీచర్లు ఉన్నారు.

సిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయుల నిరసన

దండేపల్లి: సెప్టెంబర్ 1 (వుదయం విలేకరి)

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) విధానానికి వ్యతిరేకంగా పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తాళ్లపేటలో ఉపాధ్యాయులందరూ మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగుల భవిష్యత్ ఆర్థిక భద్రతకు పెన్షన్ ఎంతో కీలకమని, సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగ విరమణ అనంతరం ఎదురయ్యే ఆర్థిక అనిశ్చితిపై ఆందోళన వ్యక్తం చేశారు.ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులంతా ఏకతాటిపై నిలిచి తమ నిరసనను శాంతియుతంగా వ్యక్తం చేశారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్లపేటకు చెందిన ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో అష్ట మహాకాళి హోమాలు

ఆలయ చైర్మన్ ఎర్రవల్లి మాధవరెడ్డి

శంకర్ పల్లి సెప్టెంబర్ 01 (వుదయం)

శంకర్‌పల్లి మండల పరిధిలోని పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడెం గ్రామ శివారులో గల శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో అష్ట మహాకాళి హోమాలు ఈనెల 6,7,8 తేదీలలో మూడు రోజుల పాటు అమిత్ స్వామీజీ ఆధ్వర్యంలో జరపబడుతాయని ఆలయ చైర్మన్ మాధవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 120 సంవత్సరాలకు ఒకసారి జరిగే అరుదైన మహా హోమమని, భక్తులు అధిక సంఖ్యలో హోమంలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని చైర్మన్ కోరారు.

62 కోట్లతో మధిరకు కొత్త రూపు

భట్టి విక్రమార్క చొరవతో అభివృద్ధి పనులకు శ్రీకారం: మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

మధిర, సెప్టెంబర్ 1 వుదయం ప్రతినిధి:

మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకున్నారని మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత తెలిపారు.మధిర పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు సుమారు రూ.62 కోట్ల నిధుల ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో మెటల్ రోడ్ల నిర్మాణానికి రూ.17 కోట్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.46 కోట్లు, అలాగే సీసీ డ్రైన్లు, ఆర్‌సీసీ కల్వర్టుల నిర్మాణానికి అవసరమైన పనులను గుర్తించి సమగ్ర నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.భట్టి విక్రమార్క చొరవతో నిధుల ప్రక్రియ వేగవంతం కావడంతో మున్సిపాలిటీ అభివృద్ధి కమిటీ సభ్యులు మంగళవారం 15వ, 16వ వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో తక్షణమే చేపట్టాల్సిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించారు.పట్టణంలోని పలు వార్డుల్లో పేరుకుపోయిన మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ వ్యవస్థనుమెరుగుపరచనున్నట్లు తెలిపారు. నాణ్యమైన రోడ్లు, మెరుగైన మౌలిక వసతులతో మధిర పట్టణ రూపురేఖలను మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామనిచెప్పారు.అధికారుల స్థాయిలో నివేదికల ప్రక్రియ పూర్తయిన వెంటనే అభివృద్ధి పనులను సత్వరమే ప్రారంభించేలా కసరత్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మధిర అభివృద్ధికి రూ.62 కోట్ల నిధుల ప్రతిపాదనలకు చొరవ చూపిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, కమిషనర్ శామ్యూల్ పాల్ బెంటెక్, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, పట్టణ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, నాయకులు మిర్యాల వెంకటరమణ గుప్తా, రంగా శ్రీనివాస రావు, తన్ని రామకృష్ణ, కౌన్సిలర్లు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, నకరికంటి రాజేశ్వరి, డివిజన్ అధ్యక్షులు మాగం ప్రసాద్, మైలవరం చక్రి, నాయకులు సామినేని రామ నాథ ం, బోయ పాటివెంక టేశ్వ ర రావు, న గ రిగ ంటి గోవిందు, జగన్నాథచారి, వినోద్, సందీప్, సబ్‌ఇంజనీర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

శంకర్ పల్లి: సెప్టెంబర్ 01 (వుదయం)

శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డులు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే వెంటనే రేషన్ కార్డు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. కుటుంబ సభ్యులు మిగిలిన వారు ఉంటే దరఖాస్తు చేసుకుంటే వారి పేర్లు రేషన్ కార్డులు నమోదు అవుతాయని చెప్పారు. మధ్య దళారులను ఆశ్రయించకుండా ప్రతి ఒక్కరు రేషన్ కార్డు లబ్ది పొందుటకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి, తహసిల్దార్ సురేందర్, ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్ర గోవిందమ్మ గోపాల్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ

ముషీరాబాద్, సెప్టెంబర్ 01(వుదయం)

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ డిమాండ్ చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బకాయిలను చెల్లించకపోవడంతో విద్యార్థుల చదువులు కొనసాగించడం కష్టంగా మారిందని తెలిపారు. అదేవిధంగా ఫీజు బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. అలాగే కాలేజీల్లో విద్యార్థుల నుంచి ఫీజుల కోసం ఒత్తిడి లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, పెండింగ్ బకాయిలపై తక్షణమే నిర్ణయం తీసుకుని ప్రత్యేకంగా ఒక జీఓ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ముషీరాబాద్ మండల అధ్యక్షుడు గూడపర్తి సంతోష్,బి.సి,ఎస్సీ,ఎస్టీ జేఏసీ అధ్యక్షుడు లోడ్ శ్రీనివాస్ గౌడ్,నాయకులు సాయి గోపాల్,శివ ప్రసాద్ గౌడ్,మనోజ్ కుమార్,కల్పన,వెంకట రెడ్డి,రామ్ చరణ్, భువన పాల్గొన్నారు.

యూనిఫాంలు, వర్క్ బుక్స్ అందజేత

శంకర్ పల్లి: సెప్టెంబర్ 01 (వుదయం)

శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపురం ఒకటవ వార్డులో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ లు, వర్క్ బుక్స్‌ను ఒకటవ వార్డు కౌన్సిలర్ ఎర్ర ఆనంద్ రావు, 9వ వార్డు కౌన్సిలర్ గణేష్, పదో వార్డు కౌన్సిలర్ రాజెండ్ల వసంత మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాడపతి చంద్రమౌళిలు అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదువుకొని వృద్ధులకు రావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రతిరోజు పిల్లలు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు కె. వాసంతి దేవి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నందిని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారు.

శంకర్ పల్లి పురపాలక సంఘం కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశం

శంకర్ పల్లి సెప్టెంబర్ 01 (వుదయం)

శంకర్ పల్లి మున్సిపల్ కేంద్రంలోనీ మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన మరియు మున్సిపల్ కమిషనర్ ఎ.యోగేష్ ఆధ్వర్యంలో సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు,పాల్గొన్నారు.అనంతరం మున్సిపల్ కౌన్సిలర్స్ వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలు భూగర్భ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సి.సి రోడ్ల. నిర్మాన పనులు, స్ట్రీట్ లైట్స్, పట్టణ అభివుద్ధి, పారిశుద్ధ్య,సమస్యలపై సూచనలు ఇవ్వడం జరిగింది. 13 వ వార్డు కౌన్సిలర్ చాకలి అశోక్ మాట్లాడుతూ... ఫత్తేపూర్ రోడ్డు మార్గం గుంతల.మయంగా ఉండడం వర్షాల కారణంగా రోడ్డు గుంతల మయంగా మారి వచ్చి పోయే వాహన దారులకు ప్రమాదాలను తలపిస్తుంది కావున ఇట్టి రహదారిని నిర్మాణం చేపట్టాలని,అలాగే వినాయక చవితి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక విగ్రహాలూ నిమజ్జనం నిమిత్తం మూసి నది ప్ర

బీజేవైఎం నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆందోళన

పెద్దపల్లి సెప్టెంబరు 01 (వుదయం ప్రతినిధి)

బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన గూండాలు దాడికి పాల్పడ టాన్ని తీవ్రంగా ఖండిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీజేవైఎం నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాలను దహనం చేసి, రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య విలువలను, ప్రతిపక్ష పార్టీల హక్కులను కాలరాస్తూ దాడులకు పాల్పడటం సిగ్గుచేటని బీజేవైఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా వారు అభివర్ణించారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడులకు పాల్పడు తున్నారని విమర్శించారు. ఇలాంటి దాడులతో బీజేపీ శ్రేణులను భయపెట్టడం కాంగ్రెస్ పార్టీ వల్ల కాదని, ప్రజాస్వామ్య పద్ధతుల్లో కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని స్పష్టం చేశారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులను ఆలస్యం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతోందని వారు ఆరోపించారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం తక్షణమే బకాయిలను విడుదల చేసి విద్యార్థుల విద్యాభవిష్యత్తుకు భరోసా కల్పిం చాలని కోరారు. నిరసన కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ పెంజర్ల రాకేష్, బీజేపీ మండల అధ్యక్షులు మరియు సర్పంచ్ వేల్పుల రమేష్, బీజేవైఎం నాయకులు కూసనపల్లి మధుకరన్ భగవత్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రేండ్ల వేణు బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి ఉమేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేందర్, బీజేపీ నాయకులు పోగుల రాజు, సిలివేరి మహేష్, కుక్క అంజి,ముక్కెర కుమార్, వెలిచల నితిన్,తదితరులు పాల్గొన్నారు

ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు

కమ్మర్పల్లి ఎస్ఐ సిహెచ్ సతీష్

కోరుట్ల సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

రానున్న శ్రీ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కమ్మర్పల్లి మండలంలోని కొనసముందర్ గ్రామంలో కమ్మర్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సతీష్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ తరఫున ప్రత్యేక అవ గాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా ఆధ్యాత్మిక వాతావరణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎలా జరుపుకోవాలో ఈ సమావేశంలో గ్రామస్థులకు వివరించారు ఈసమావేశంలో ఎస్ఐ సతీష్ తెలిపిన ముఖ్య అంశాలు మండపాల ఏర్పాటుకు మైక్ సెట్ల వినియోగానికి పోలీసు శాఖ సంబంధిత అధి కారుల నుండి అనుమతులు తీసుకోవాలి భద్రతా చర్యలు మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాత్రి వేళల్లో మండపాల వద్ద నిర్వాహకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు పరిమితులకు లోబడి మైక్ సెట్లు వాడాలి డీజేలకు అనుమతి లేదు సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం నిర్దేశిత పరిమితులకు లోబడి మాత్రమే సౌండ్ సిస్టమ్స్ ఉపయోగించాలి.

ఘనంగా 70వ ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు: ఎంఈఓ హరి ప్రసాద్

ముత్తారం సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి):

70వ ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో భాగంగా ముత్తారం మండల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం దర్యాపూర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కోకో, వాలీబాల్, కబడ్డీ పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 150 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా ఎంఈఓ హరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసా నికి ఎంతో దోహదపడతాయని, క్రమశిక్షణ, జట్టుస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొం దిస్తాయని అన్నారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షిం చారు.ఎస్సై రవి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానం గా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. క్రీడలు ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో పాల్గొనేలా తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు.ప్రిన్సిపాల్ డా. కేసరి సంతోష్‌కు మార్ మాట్లాడుతూ తమ పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు అవకాశం కల్పించడం ఆనందం గా ఉందన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొంటున్నారని, క్రీడల ద్వారా వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయవ చ్చని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ పోటీలు విజయవం తంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ

కార్యక్రమంలో సర్పంచ్ రాపెల్లి రాజయ్య, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కే. వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల ఉపాధ్యా యులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులపై ఏఈఓ దురుసు వైఖరి!

యూరియా ఆన్‌లైన్ నమోదు, పీఎం కిసాన్ కోసం వెళ్తే నిర్లక్ష్య సమాధానాలు

ముత్తారం సెప్టెంబర్ 01(ఉదయం ప్రతినిధి):

రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన వ్యవసాయశాఖ అధికారి తమతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని మైదంబండ రైతు వేదిక క్లస్టర్ పరిధిలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి ఆన్‌లైన్ సేవల కోసం కార్యాలయానికి వెళ్లినా సానుకూలంగా స్పందించకుండా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నా రని ఆరోపిస్తున్నారు.మచ్చుపేట గ్రామానికి చెందిన రైతులు పుల్లూరి బాపు, శ్రీనివాస్ మాట్లాడుతూ.. యూరియా బస్తాల ఆన్‌లైన్ నమోదు, ప్రధానమంత్రి కిసాన్ యోజన పథ కానికి సంబంధించిన ఆన్‌లైన్ నమోదు కోసం సంబంధిత ఏఈఓను సంప్రదించామని తెలిపారు. అయితే తమతో దురుసుగా మాట్లా డటంతో తీవ్ర అసంతృప్తికి గురయ్యామని పేర్కొన్నారు.రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాల్సిన అధికారులు ఇలా వ్యవహరిం చడం బాధాకరమని రైతులు అన్నారు. ఈ విషయంపై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి, రైతులతో మర్యాదగా వ్యవహరించేలా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేసారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

ఏఐఎఫ్‌బీ పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్ డిమాండ్

పెద్దపల్లి సెప్టెంబరు 01 (వుదయం ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలతోపాటు అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని ఏఐఎఫ్‌బీ పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కు మార్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజే శారు. హామీలు అమలు చేయలేకపోతే ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని నిరసన వ్యక్తం చేశారు.

మహిళలకు రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, పెన్షన్ల పెంపు, రైతు భరోసా, ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం తదితర హామీలను అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయడం తోపాటు పెండింగ్ డీఏలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుక్క అశోక్, నూనె వెంకటేశ్, మహరాజ్, షఫీ, కుక్క చరణ్, ఒడ్డపల్లి తిరుమల్‌తోపాటు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సర్ ప్రక్రియలో క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సెప్టెంబర్ 16లోగా సమర్పించాలి

- **అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు**
- **జిల్లాలో ఇప్పటివరకు 1,49,194 నోటీసులు జనరేట్ చేయగా, అందులో 58,313 నోటీసులు ఓటర్లకు అందజేత**

పెద్దపల్లి, సెప్టెంబర్-01 (వుదయం ప్రతినిధి)

సర్ కార్యక్రమంలో భాగంగా ప్రచురిం చిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సెప్టెంబర్ 16వరకు సమర్పిం చవచ్చని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలె క్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సర్ కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వ హించారు. సర్ ప్రక్రియలో చేపడుతున్న చర్యలు, డ్రాఫ్ట్ ఓటరు జాబితా, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, నోటీసులు, విచారణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చే క్లెయిమ్‌లు, అభ్యంతరాలన్నిం టినీ నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరి స్తామని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఓటరు పేరు కూడా జాబితాలో లేకుండా ఉండకూడ దనే ఉద్దేశంతో సవరణ ప్రక్రియను పారదర్శ కంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నో మ్యాపింగ్, అనామలీస్‌గా గుర్తించిన ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 1,49,194 నోటీసులు జనరేట్ చేయగా, అందులో 58,313 నోటీసు లను సంబంధిత ఓటర్లకు అందజేసినట్లు వెల్ల డించారు. నోటీసు జారీ చేసిన తేదీ నుంచి ఏడు రోజుల అనంతరం సంబంధిత ఎలక్టోరల్ రిజి స్ట్రేషన్ అధికారి ఆధ్వర్యంలో విచారణ నిర్వహి స్తామని చెప్పారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత గడువులోగా విచారణకు హాజరై తమ ఓటు హక్కుకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికా రులు విజయ్, ఐటి టెక్నికల్ కిరణ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

జగిత్యాల సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందజేయాలని సంకల్పంతో ప్రోసిడింగ్ పత్రాలను అందజేయడం జరిగింది అట్టి ప్రొసీడింగ్ పత్రం ద్వారా మెట్పల్లి మండలం చౌలమద్ది గ్రామానికి చెందిన కొండా లక్ష్మి లింగం దంపతులు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని మంగళ వారం నిర్వహించిన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని గృహ నిర్మాణ యజమానులకు నూతన వస్త్రాలను అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసమే కృషి చేస్తుందని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందని ప్రోసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణం చేపట్టుకొని సొంతింటి కల సహకారం చేసుకోవాలని సూచించారు ఇంకా ఎవరైనా అర్హులు రానివారు ఉంటే వారందరికీ కూడా త్వరలోనే అందజేస్తామ న్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ లింగారెడ్డి స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు

కథలాపూర్ మండల కేంద్రంలో బీజేపి నేతల నిరసన

కోరుట్ల సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేసిన భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని నాంపల్లిలో బీజేపి రాష్ట్ర కార్యాలయం పైన కాంగ్రెస్ కార్య కర్తల దాడి చేయడం దారుణమని కాంగ్రెస్ నాయకుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు దాడికి ప్రతిదాడి తొందర్లోనే ఉంటదని అలాగే కాంగ్రెస్ డౌన్.. డౌన్ ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్రి సత్యం గాందారి శ్రీనివాస్ సర్పంచ్ మల్యాల రమేష్ కాసోజి ప్రతాప్ కథలాపూర్ మహేష్ జీవన్ రెడ్డి ప్రసాద్ ప్రమోద్ మహేష్ సాయిరెడ్డి కిషోర్ రాజశేఖర్ వినోద్ అనీల్ కిషోర్ శ్రీకర్ ప్రభూ సురేష్ రవి రత్నాకర్ శ్రీకాంత్ భూమయ్య మహేష్ అనుదీప్ తిరుప తి రాజం భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత...

- **ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే కూల్చి వేస్తున్నారని మహిళా ఆందోళన**
- **నోటీసులు ఇచ్చిన తర్వాతే నిబంధనల ప్రకారం కూల్చివేత**
- **కమిషనర్ శ్రీనివాస్ గౌడ్**

మెట్ పల్లి సెప్టెంబర్ 01 (వుదయం విలేకరి)

మెట్‌పల్లి పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించిన పలు నిర్మాణాలపై మున్సిపల్ అధి కారులు చర్యలు చేపట్టారు టౌన్ ప్లానింగ్ విభాగం పోలీసుల సహకారంతో జేసీబీల ద్వారా పలు నిర్మాణాలను కూల్చివేశారు పట్ట ణంలోని ఓ వార్డులో ఇంటి నిర్మాణాన్ని అధి కారులు తొలగించేందుకు ప్రయత్నించడంపై ఓ మహిళ ఆందోళన వ్యక్తం చేశారు ఎలాంటి ముందస్తు సమాచారం నోటీసులు ఇవ్వకుం డానే పోలీసులు జేసీబీ లతో వచ్చి నిర్మాణాన్ని కూల్చివేస్తున్నారని ఆమె ఆరోపించారు గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినందుకు తనపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఇంటిని కూల్చివేస్తున్నారని కన్నీటి పర్యంతమ య్యారు విషయం కోర్టు పరిధిలో విచారణలో ఉండగా నిర్మాణంపై అధికారులు ఎలా చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు అదేవి ధంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ సమీపంలో నిర్మాణంలో ఉన్న పెంట్‌హౌస్‌ను అధికారులు తొలగించే చర్యలు చేపట్టారు అయితే ఇంటి యజమాని తాము మున్సిపల్ పన్నులు చెల్లిస్తున్నామని నిర్మాణానికి అనుమతి తీసుకున్నామని తెలిపారు వెల్లుల్ల రోడ్డులో నిర్మిస్తున్న మరో భవనానికి సంబం ధించిన బేస్‌మెంట్ లెవల్‌ను కూడా అధికా రులు తొలగించారు

నోటీసులు ఇచ్చిన తర్వాతే చర్యలు కమి షనర్ శ్రీనివాస్ గౌడ్

అక్రమ నిర్మాణాల కూల్చివేతపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ను వివరణ కోరగా పట్టణంలోని పలు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందాయని తెలిపారు జిల్లా యంత్రాంగం సూచనల మేరకు ఆర్డీవో స్థాయి అధికారులు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం పోలీస్ శాఖతో సమీ క్షించిన అనంతరం నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలకు నోటీసులు జారీ చేసినట్లు వివరించారు ముందస్తు సమాచారం నోటీసులు ఇచ్చిన తర్వాతే నిబంధనల ప్రకారం అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నా మని కమిషనర్ స్పష్టం చేశారు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల మున్సిపల్ ఆదాయానికి కూడా నష్టం వాటిల్లు తుందని పేర్కొన్నారు.

కొత్తపల్లి అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కరీంనగర్ సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి):

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరిం చుకుని ప్రపంచవ్యాప్తంగా భక్తులు భక్తిశ్రద్ధ లతో ప్రత్యేక పూజలు, భజనలు, సంకీర్తనలు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటు వంటి శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.శ్రీకృష్ణునికి వివిధ రకాల పూజా ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది వారు చెప్పారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అర్ధరాత్రి శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్ర సమయాన్ని పురస్క రించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హించారని వారు చెప్పారు. ప్రత్యేక అలంకరణలు, పూజలు, భజనలు, సంకీర్తనలు, గీతా పారాయణం మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రీకృష్ణుని జన్మదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా శ్రీకృష్ణుని జన్మ వృత్తాంతం ఆలోచింపజేసింది మరియు వారు విద్యార్థులందరికీ ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపి ఆ భగవం తుని యొక్క ఆశీస్సులు ముందుకు పయనిం చాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారి మారినా... మారని నేమ్ బోర్డు...

అయోమయానికి గురవుతున్న తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు..

మెట్ పల్లి సెప్టెంబర్ 01 (వుదయం విలేకరి)

మెట్పల్లి తహసిల్దార్ కార్యాలయా నికి వచ్చే ప్రజలు అయోమయానికి గుర వుతున్నారు గత కొద్ది రోజుల క్రితం ఈ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ నేతాను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసింది ఇటీవల ఆమె స్థానంలో ముప్తార్ పాషా ను నియమిం చారు ఆరు రోజులు గడుస్తున్న ఇప్పటివ రకు గత తహసిల్దార్ నీతా పేరుతోనే కార్యాలయం ముందు నేమ్ బోర్డు ఉండడం కార్యాలయానికి వచ్చే స్థానికు లను అయోమయానికి గురిచేస్తుంది కనీసం నేమ్ బోర్డును కూడా మార్చని అధికారుల తీరుపై స్థానికులు తహసి ల్దార్ ఎవరనే దానిపై అయోమయ పరిస్థి తిలో ఉన్నారు.

ఇందిరమ్మ పథకంలో బిల్లులు రాని వారు నిర్ణీత దరఖాస్తు ఫారాల సమర్పణ

జగిత్యాల సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల అర్బన్ కాలనీ శివారు నందు గతంలో మంజూరైన ఇందిరమ్మ పథకంలో నిర్మించుకుని మధ్యలో నిర్మాణం ఆగిపోయిన అనగా బేస్మెంట్ కానీ గోడల వరకు నిర్మించుకుని ప్రభుత్వం నుండి ఏమైనా బిల్లులు పొందిన వారు సంబంధిత జగిత్యాల మున్సిపల్ కార్యాలయం గృహనిర్మాణ సంస్థ కార్యాలయం కలెక్టరేట్ లోని రూమ్ నెం 124 నందు నిర్ణీత దరఖాస్తు ఫారం నందు మీ యొక్క పూర్తి బయోడేటా నింపి (10) రోజులలో అనగా తేదీ 2 9 2026 నుండి 11 9 2026 మధ్యన పైన పేర్కొనబడిన కార్యాలయం నందు సమర్పించగలరు

ఇట్టి దరఖాస్తు ఫారంనకు జతచేయ వలసినవి

ఆధార్ కార్డు జిరాక్స్ రేషన్ కార్డు జిరాక్స్ ప్రభుత్వం మంజూరు చేసిన ప్లాట్ దృవపత్రము జిరాక్స్ మీకు కేటా యించిన ప్లాట్ నిర్మాణం చేసిన బేస్మెంట్/ గోడలకు సంబందించిన ఫోటోలు మీరు ప్రస్తుతం నివాసం ఉన్న టువంటి అడ్రస్ ఫోన్ నెంబర్ నమోదు చేయగలరు ధరఖాస్తు చేసుకొనుటకు సంబధిత గృహనిర్మాణ సంస్థ కార్యాలయం కలెక్టరేట్ లోని రూమ్ నెం 124 జగిత్యాల మున్సిపల్ కార్యాలయం నందు అందుబాటులో కలవు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

ఉక్రెయిన్ లో మరణించిన జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన సుదర్శన్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ హస్నాబాద్‌కు చెందిన వావిలాల సుదర్శన్ రష్యా ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమైన విష యమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అన్నారు ఈ విషాద సమయంలో సుదర్శన్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన సుదర్శన్ కు ఇలా జరగడం గ్రామానికి కుటుంబ సభ్యులకు తీరని లోటని ఈ కష్ట సమయంలో ప్రభుత్వం ప్రజాప్రతిని ధులుగా మనం ఆ కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నా రు. అవసరమైన సహాయం అందించేం దుకు కృషి చేస్తానని కుటుంబ సభ్యులు ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని ప్రభు త్వం మీకు అండగా ఉంటుంద న్నారు.

పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన కిషన్‌రెడ్డి

ముత్తారం సెప్టెంబర్ 01(ఉదయం ప్రతినిధి):

మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఉగ్గే మొగిలి తండ్రి రాజయ్య,బుద్ధర్తి సంజీవ్,శంకర్,రాజేశంల తల్లి రాజమ్మ ఇటీవల మృతి చెందారు.మంగళవారం వారి నివాసాలకు వెళ్లిన మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరా మర్శించి,మృతికి సంతాపం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ రవీందర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు అత్తే చంద్రమౌళి,మాజీ ఎంపీపీ ముత్యాలు,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్,మాజీ ఏఎంసీ డైరెక్టర్ నమ్మశాని సమ్మయ్య, గ్రామ సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య,ఉప సర్పంచ్ కార్కురి సతీష్,మూడో వార్డు సభ్యురాలు రావుల లక్ష్మి ,ఆమె తనయుడు రావుల శేఖర్,ఆరో వార్డు సభ్యురాలు మనేశ్వరి శ్రీశైలం,వార్డు సభ్యుడు సమ్మయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు కేక్కర్ల శీను,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం దినేష్,ఏఎంసీ డైరెక్టర్ రమేష్, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్యతో పాటు పలువురు కార్యక ర్తలు పాల్గొన్నారు.

గులాం అహ్మద్ అన్వర్ ఉద్యోగిగా ఆయన చేసిన సేవలు మరువలేనివి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి సెప్టెంబర్ 01 (వుదయం విలేకరి)

ఆర్‌అండ్‌బీ పనులను మార్చి నాటికి పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ఆర్‌అండ్‌బీ పనుల పురోగతిపై ఏఈలు, డీఈలతో సమీక్షించిన కలెక్టర్

పెద్దపల్లి, సెప్టెంబర్-01 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వచ్చే మార్చి నెలలోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఆర్‌అండ్‌బీ శాఖ పనులపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల్లో జరుగుతున్న రహదారులు, భవనాలు, ఇతర ఆర్‌అండ్‌బీ పనుల పురోగతిని మండలాల వారీగా సమీక్షించారు. పనులు ప్రారంభం కానివి, వివిధ దశల్లో ఉన్నవి, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో చేపడుతున్న అన్ని ఆర్‌అండ్‌బీ పనులను వేగవంతం చేసి మార్చి నెలలోగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా రహదారి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం పనులను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, పనుల పురోగతి, నాణ్యత, బిల్లుల చెల్లింపులను సమర్థవంతంగా పర్యవేక్షించాలని సూచించారు.

ప్రతి పనికి సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి

మండలంలో చేపడుతున్న ఆర్‌అండ్‌బీ పనులకు సంబంధించి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ప్రారంభం కాని పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వివిధ దశల్లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌అండ్‌బీ ఈ ఈ భావ్ సింగ్,ఏఈలు, డీఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు.. ఓపీఎస్ పునరుద్ధరణకు ఉద్యోగుల గళం

- సెప్టెంబర్ 1ను పెన్షన్ విద్రోహ దినంగా పాటించిన ఉద్యోగులు
- సెప్టెంబర్ 10న 'చలో హైదరాబాద్'కు పిలుపు

ముషీరాబాద్, సెప్టెంబర్ 01(వుదయం)

CPS విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (OPS)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులు సెప్టెంబర్ 1ను 'పెన్షన్ విద్రోహ దినం–బ్లాక్ డే'గా పాటించారు. TGEJAC హైదరాబాద్ సిటీ ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద లంచ్ అవర్ డెమో నిర్వహించి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. TGEJAC హైదరాబాద్ సిటీ చైర్మన్ కట్టకూరి శ్రీకాంత్, కన్వీనర్ గండూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భీమా భవన్, అబిడ్స్‌తో పాటు ఖైరతాబాద్‌లోని ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్ వద్ద జరిగిన కార్యక్రమాల్లో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'CPS రద్దు చేయాలి.. OPSను పునరుద్ధరించాలి' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమానికి TGEJAC చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఎలూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల ఉద్యమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగుల పదవీ విరమణ అనంతర జీవితానికి భద్రత కల్పించాలంటే OPSను పునరుద్ధరించాల్సిందేనని స్పష్టం చేశారు. CPS విధానాన్ని ఇకపై కొనసాగించకుండా ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగుల ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాయకులు కోరారు. 2వ PRC అమలు, పెండింగ్‌లో ఉన్న ఆరు విడతల DA, DR విడుదల, పెండింగ్ బిల్లుల చెల్లింపు, నూతన EHS సమర్థవంతమైన అమలు, HoD ఉద్యోగులకు సెక్రటేరియట్‌లో 12.5 శాతం కోటా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగులకు నాయకులు పిలుపునిచ్చారు. హక్కుల సాధన కోసం ఉద్యోగులంతా ఐక్యంగా కదలాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ముజీబ్ హుస్సేన్, శ్యామ్, ముత్యాల సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు, ఉమాదేవి, శైలజ, చంద్రశేఖర్, కొండల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి తదితర TGEJAC హైదరాబాద్ సిటీ నాయకులతో పాటు వివిధ శాఖల యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు, HoD ఉద్యోగులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో "పెన్షన్ విద్రోహ దినం"

నినాదాలతో మారుమోగిన పెద్దపల్లి కలెక్టరేట్

పెద్దపల్లి సెప్టెంబరు 01 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల హక్కుల సాధన కోసం తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన "పెన్షన్ విద్రోహ దినం – చలో కలెక్టరేట్" కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. మధ్యాహ్నం 12:30 గంటలకు ఐడీఓసీ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జిల్లాలోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు నల్ల దుస్తులు, నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున సమావేశమై ప్రభుత్వానికి నిరసన స్వరం వినిపించారు. TGEJAC జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని, అదే ఉద్యోగుల న్యాయమైన హక్కులు నేడు నిర్లక్ష్యానికి గురవడం బాధాకరమని అన్నారు. సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టిందని, వెంటనే ఓపీఎస్ పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాలు పాలించిన రాజకీయ నాయకులకు పెన్షన్ ఉంటది కానీ 30 నుంచి 30 సంవత్సరాల సర్వే చేసిన ఉద్యోగులకు మాత్రం పెన్షన్ లేకపోవడం చాలా బాధాకరం. ఇది కేవలం పెన్షన్ సమస్య కాదని, ఉద్యోగుల గౌరవం, భద్రతకు సంబంధించిన ఉద్యమమని పేర్కొంటూ, ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ మహాధర్నాను చరిత్రాత్మక విజయంగా నిలబెడతామని హెచ్చరించారు. TGEJAC జిల్లా కన్వీనర్ తూము రవీందర్ మాట్లాడుతూ, జిల్లాలోని 206 ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాలు ఐక్యంగా ఈ ఉద్యమంలో పాల్గొనడం ఉద్యమ బలాన్ని చాటిందన్నారు. TGO జిల్లా కార్యదర్శి గండు సురేష్ మాట్లాడుతూ, ఉద్యోగుల ఐక్యతే ఉద్యమానికి ప్రధాన బలమని అన్నారు. సీపీఎస్ రద్దు, డీఏల విడుదల, పీఆర్సీ అమలు వంటి అంశాల్లో ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగి ఉద్యమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. TNGO జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన హక్కుల కోసం ప్రారంభమైన ఈ ఉద్యమం మరింత ఉధృతమవుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ప్రతి మండలం, ప్రతి కార్యాలయం నుంచి ఉద్యోగులు స్వచ్ఛందంగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. నల్ల దుస్తులతో జరిగిన

ఈ నిరసన ఉద్యోగుల ఆవేదనకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ మహాధర్నాలో పెద్దపల్లి జిల్లా నుంచి భారీ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ రాష్ట్ర నాయకులు సందీప్ రావు, టీఎన్జీఓ అసోసియేట్ అధ్యక్షులు గోపు అనిత, కోశాధికారి కొమురయ్య, కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి, టీజీఓ కార్యదర్శి గండు సురేష్, జిల్లా సంఘ బాధ్యులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, స్వప్న కుమారి, ప్రవీణ్, శ్రీధర్, రమేష్, రాజారత్నం, సౌమ్య, అంజయ్య, నిశాంత్ రావు, శిల్ప, స్వప్న, శివ, శ్రీనివాస్, టీజీఓ జిల్లా కార్యదర్శి గండు సురేష్, కార్యవర్గ సభ్యులు రవీంద్రనాథ్, గోడిశాల శ్రీనివాస్, సాజిద్ అలీ, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సభ్యులు కంపెల్లి రమేష్, సురేష్, యు టి ఎఫ్ అధ్యక్షులు లక్ష్మణ్, ఇంజనీరింగ్ అసోసియేషన్ సభ్యులు రవీంద్రచారి, నరేష్, సమర్ సేన్, మధుబాబు, టీఎన్‌జీఓస్ గ్రామీణ సంఘం, కార్యదర్శి ప్రేమ్ సాగర్, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్షురాలు భాగ్యమ్మ, కార్యదర్శి రాజిరెడ్డి మరియు వారి సంఘ సభ్యులు, రామగుండం యూనిట్ అధ్యక్షుడు జగన్, కార్యదర్శి సరిత, మరియు వారి సంఘ సభ్యులు, పీఏఓ ఫోరం ప్రతినిధులు మహేందర్ రెడ్డి, రామ్ కుమార్, ట్రెజరీ ఫోరం ప్రతినిధులు సంతోష్, శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, స్వప్న కుమారి, మనెమ్మ, రవి, దివ్య, శ్యాం కుమార్, మెడికల్ ఫోరం ప్రతినిధులు వీరగోని శ్రీనివాస్, ప్రవీణ్, లక్ష్మణ్, రాజేశం, మధు, శ్రీనివాసులు, వెటరినరీ ప్రతినిధులు అధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి సాదిక్ లు పాల్గొన్నారు. చివరగా నాయకులు మాట్లాడుతూ, "ఇది ప్రారంభం మాత్రమే... ఉద్యోగుల న్యాయమైన హక్కులు సాధించే వరకు ఉద్యమం ఆగదు" అని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను భారీ విజయవంతం చేయాలని జిల్లా ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

బద్ది పోచమ్మ ఆలయానికి భక్తుల పోటెత్తు

వేములవాడ, సెప్టెంబర్ 1 (వుదయం ప్రతినిధి) :

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలైన శ్రీ బద్ది పోచమ్మ, గ్రామదేవత శీతల దేవి ఆలయాల్లో మంగళవారం భక్తుల సందడి నెలకొంది. మంగళవారం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు,మహిళా భక్తులు అమ్మవార్లకు భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఒడిబియ్యం, చీర–సారె, బెల్లం సాకలు సమర్పించడంతో పాటు పట్నాలు వేసి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణాలు భక్తుల రాకతో సందడిగా మారాయి, ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లు, తాగునీరు, ప్రసాద వితరణ తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచారు. ఏర్పాట్లను ఆలయ ఏఈవో నాగుల మహేష్ స్వయంగా పర్యవేక్షించారు. ఆలయ పర్యవేక్షకులు వెంకట లక్ష్మి , ఇతర సిబ్బంది భక్తులకు సేవలందించారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్

జగిత్యాల సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల మండలం మోతె గ్రామంలో ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) కింద వచ్చిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు మోతె గ్రామంలో ఎల్ఆర్ఎస్ కు సంబంధించి అందిన దరఖాస్తుల్లో పేర్కొన్న వివరాలను సంబంధిత స్థలాల్లో పరిశీలించారు దరఖాస్తుదారులు సమర్పించిన వివరాలు స్థల పరిస్థితి లేఅవుట్‌కు సంబంధించిన అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనను ప్రభుత్వ మార్గదర్శకాలు నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు క్షేత్ర స్థాయి పరిశీలనలో వాస్తవ పరిస్థితులను పూర్తిగా నమోదు చేసి అర్హత కలిగిన దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి క్షేత్ర స్థాయి పరిశీలనకు సంబంధించిన వివరాలను టీపీఓ శ్రీనివాస్ ఎంపీఓ వాసవి తదితర అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో టీపీఓ శ్రీనివాస్ ఎంపీఓ వాసవి సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియ పరిశీలన

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణ ఏసుకొని గుట్ట ప్రాంతంలో స్థానిక వార్డు కౌన్సిలర్ ఉప్పల ఉమాదేవి ప్రభాకర్ ల ఆధ్వర్యంలో 156 157 158 వ బూతులలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో కొంతమంది కి నోటీసులు ఇవ్వడం జరిగింది అట్టి నోటీసులలో చేపట్టిన సవరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 156వ బూతులో మొత్తం 684 మంది ఓటర్లు ఉండగా అందులో 177 మందికి నోటీసులు అలాగే 177వ బూతులో మొత్తం 81 మంది ఓటర్లు ఉండగా అందులో 240 మంది కి నోటీసులు వచ్చాయని అలాగే 158 వ బూతులో 999 మంది ఓటర్లు ఉండగా 394 మంది కి నోటీసులు వచ్చాయని వారందరూ కూడా అధికారులు

సూచించిన విధంగా తగిన సమాచారాన్ని అందించుకొని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు నూతనంగా ఓటు నమోదు చేసుకునేవారు ఫారం నెంబరు 6 పూర్తి చేసి అధికారులకు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి నాయకులు పుప్పాల ప్రభాకర్ స్థానిక అవార్డు ప్రజలు మహిళలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదాన సేవల్లో సదాశయ స్ఫూర్తిదాయకం..!

1,645 నేత్రదానాలు చేయించడం అభినందనీయం: డాక్టర్ సుపర్ణ.

పెద్దపల్లి సెప్టెంబరు 01 (వుదయం ప్రతినిధి)

నేత్ర, అవయవ, శరీరదానాలపై 18 ఏళ్లుగా సదాశయ ఫౌండేషన్ చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్‌నెస్ అండ్ విజువల్ ఇంపైర్మెంట్ (ఎన్‌పీసీబీ అండ్ వీఐ) జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుపర్ణ ప్రశంసించారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ఇప్పటి వరకు 1,645 నేత్రదానాలు చేయించడం అభినందనీయమన్నారు. 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వాసన్ ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వాసన్ ఐ బ్యాంక్ సీనియర్ మేనేజర్ అరవింద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి డాక్టర్ సుపర్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులను సత్కరించి సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ... కాళోజీ నారాయణరావు నేత్ర, దేహదాన స్ఫూర్తితో 2008 అక్టోబరు 2న సదాశయ ఫౌండేషన్ ఏర్పాటైందన్నారు. గత

18 ఏళ్లుగా నేత్ర, అవయవ, శరీరదానాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 1,645 నేత్రదానాలు, 160 దేహదానాలు, 95 అవయవదానాలు చేయించినట్లు వివరించారు. నేత్ర, అవయవ, శరీరదానాల కోసం స్వచ్ఛందంగా పనిచేస్తున్న సంస్థలకు, దాతల కుటుంబాలకు ప్రభుత్వం మరింత సహకారం అందించాలని కోరారు. ప్రతి మండల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎల్లవేళలా నేత్రాలను సేకరించే సాంకేతిక నిపుణుడిని నియమించాలని సూచించారు. దీనివల్ల నేత్రదానాలను మరింతగా ప్రోత్సహించడంతోపాటు కార్నియల్ అంధత్వ నివారణకు మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు.

రాష్ట్ర స్థాయి గణిత విజ్ఞాన మేళాలో కోరుట్ల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

శ్రీసరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా ముధోల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి గణిత విజ్ఞాన మేళా (సైన్స్ ఫెయిర్) పోటీల్లో కోరుట్ల శ్రీసరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించారు ఇందులో గంధం బలరాం (4వ తరగతి) శిశు వర్గం సైన్స్ ఎగ్జిబిషన్ (విజ్ఞాన ప్రదర్శన) విభాగంలో ప్రథమ స్థానం సాధించి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల పరిధిలో జరగనున్న క్షేత్ర స్థాయి పోటీలకు ఎంపి కయ్యాడు గూడూరు అభినవ్ (7వ తరగతి) గణిత ఇన్నోవేటివ్ ప్రదర్శన విభాగంలో ద్వితీయ స్థానం సాధించాడు ఇల్లుటపు శ్రీకర్ (7వ తరగతి) గణిత ఇన్నోవేటివ్ ప్రదర్శన విభాగంలో ద్వితీయ స్థానం సాధించాడు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి పాఠశాలకు కోరుట్ల పట్టణానికి మంచి గుర్తింపు తెచ్చిన విద్యార్థులను పాఠశాల ప్రబంధకారిణి సమితి సభ్యులు ప్రధానాచార్యులు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు .

వెయ్యి రోజుల పాలన 1000 సంవత్సరాలు గుర్తు ఉండాలి

జగిత్యాల సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుంది ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయం మోతే రోడ్డు లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో వెయ్యి రోజుల ప్రజా పాలన సంబరాలు నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ హాజరై కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి జగిత్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ వెయ్యి రోజుల పాలన 1000 సంవత్సరాలు గుర్తుండేలా ఉండాలని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను పునర్నిర్మిస్తూ సంక్షేమాన్ని విస్తరిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు రైతులకు భరోసా మహిళలకు సాధికారత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ప్రపంచ స్థాయి మౌలిక వసతుల నిర్మాణం భారీ పెట్టుబడులకు ప్రోత్సాహం భవిష్యత్తు తెలంగాణకు బలమైన పునాది వేస్తూ సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు ప్రజల ఆకాంక్షలను నిరంతరం నెరవేర్చడానికి 1000 రోజుల ప్రజాపాలన రాష్ట్ర ప్రగతిలో ఒక ముఖ్యమైన మైలురాయి అని అన్నారు సన్న బియ్యం విద్యార్థులకు డైట్ ఛార్జీల పెంపు 21వేల కోట్ల రుణమాఫీ ఉచిత బస్సు 9రోజుల్లో 9వేల కోట్ల రైతు భరోసా 38వేల కోట్ల కాళేశ్వర ప్రాజెక్ట్ వడ్డీ చెల్లింపు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తెలంగాణ మోడల్ స్కూల్ విద్య వైద్యం ఏటీసీ సెంటర్ లు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత విద్యుత్ ఇలా అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే నూతన

సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారన్నారు రాష్ట్రాన్ని అప్పుల మయంగా గత ప్రభుత్వం మార్చినా వడ్డీ చెల్లిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని వెంటిలేటర్ పై ఉన్న కాంగ్రెస్ పార్టీ కి ఆక్సిజన్ లా రేవంత్ రెడ్డి పార్టీ ని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం గోలి శ్రీనివాస్ అదువాల జ్యోతి లక్ష్మణ్ ఎన్ఆర్ఐ సెల్ చాంద్ పాషా జిల్లా మైనార్టీ అధ్యక్షులు మన్సూర్ జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్ ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ సురేందర్ నాయక్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ లు దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి పట్టణ మండల పార్టీ అధ్యక్షులు కొత్త మోహన్ బాల ముకుందం సీనియర్ నాయకులు గట్టు సతీష్తా టిపర్తి శరత్ రెడ్డి డీలర్ రవి జిల్లా కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల కార్యవర్గ సభ్యులు కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు పలువురు సర్పంచులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల సెప్టెంబర్ 01 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణ శివారు కొనరావుపేట రోడ్డులో కోరుట్ల పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి పాల్గొని టెంకాయ కొట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు లను శాలువాలతో సన్మానించారు అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తో కలిసి జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ కోరుట్ల పట్టణ పద్మశాలి సంఘ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ